ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 12-02- 2025 సంపుటి: 15 , సంచిక: 314, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/-
◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్

# తర్జన భర్జన

### సీఎం, పీసీసీ చీఫ్ అభిప్రాయాల సేకరణ
### ప్రస్తుతం నలుగురితో విస్తరించే యోచన



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాకలం ప్రతినిధి): కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణపై ఆ పార్టీ అధిష్ఠానం వద్ద మరోమారు కదలిక వచ్చింది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణగోపాల్‌తో జరిగిన సమావేశంలో టీపీసీసీ కార్యవర్గంతోపాటు మంత్రివర్గ విస్తరణపైనా చర్చించారు. ఈ రెండు అంశాలపై నలుగురి అభిప్రాయాలనూ కేసీ వేణుగోపాల్ తీసుకున్నారు. వారి అభిప్రాయాలు, అధిష్ఠానం సేకరించిన ఇతరత్రా సమాచారం, సామాజిక సమీకరణాలు, ఉమ్మడి జిల్లాల వారీ ప్రాతినిధ్యం తదితరాలను పరిగణనలోకి తీసుకుని కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ దఫా విస్తరణలో నలుగురికే చాన్స్ ఉండవచ్చని అంటున్నారు. మరో వారం పది రోజుల్లో ఈ కసరత్తు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని, రాని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, అధిష్ఠానం వద్ద జరిగిన సమీక్షలో మాదిగ (ఉపకులం) కోటా కింద స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై చర్చించారు. మాల సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి పేరుపై చర్చ జరిగింది. రెడ్డి సామాజికవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెలమ సామాజికవర్గం నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి వాకిటి శ్రీహరి, లంబాడా వర్గం నుంచి బాలునాయక్ పేర్లపై ప్రధానంగా అభిప్రాయ సేకరణ జరిగినట్లు తెలుస్తోంది.

**వాకిటి శ్రీహరికి బెర్తు ఖాయం!**

లోక్‌సభ ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజికవర్గ నేతను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బెర్తు ఖరారైనట్లేనని చెబుతున్నారు. మాదిగ వర్గం నుంచి కడియం శ్రీహరి పేరు పరిశీలనలో ఉన్నా..

తరువాయి 2వ పేజీలో...



## సీఎం రేవంత్ నిబద్ధత

# అభినందనీయం

### కులాల కూర్పులో శాస్త్రీయత పాటించలేదు
### సవరణల తరువాత చట్టబద్ధత కల్పించాలి
### ఆయనకు సోదరుడిగా ఉంటా: మందకృష్ణ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజాకలం ప్రతినిధి): రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మాదిగలు, అందులోని ఉపకులాలకు మేలు చేయాలనే మంచి లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగతో అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో లోపాలున్నాయని, సవరణలు చేయాల్సి ఉందని తెలుపుతూ ఇదే అంశంపై సమయం ఇస్తే కలిసి మాట్లాడుతానంటూ మందకృష్ణ సోమవారం సీఎంకు లేఖ రాసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం కృష్ణను ఆహ్వానించగా.. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపకులాల వర్గీకరణలోని లోపాలను మందకృష్ణ.. సీఎం రేవంత్‌కు వివరించారు. కులాల కూర్పులో కమిషన్ శాస్త్రీయతను పాటించలేదని, అందువల్ల కొన్ని కులాల గ్రూపులు మా రిపోయాయని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీలను 4 గ్రూపులు (ఏ, బీ, సీ, డీ)గా వర్గీకరించాలని కోరారు. ఒకవేళ వెనకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేస్తే దాని

తరువాయి 2వ పేజీలో...

# ప్రాణం ఖరీదు 'లచ్చ'..!?




- రోడ్డు ప్రమాదం కేసులో డీల్ సెట్ చేసిన విలేఖరి..!!
- పోలీసు ఉన్నతాధికారి పేరు చెప్పి డబ్బు వసూలు
- న్యాయం చేయాలని కోరుతున్న బాధిత కుటుంబ సభ్యులు

జగిత్యాల ఫిబ్రవరి 11( ప్రజాకలం జిల్లా ప్రతినిధి): రోడ్డు ప్రమాదానికి కారకుడై ఓ మనిషి నిండు ప్రాణాన్ని తీసిన కేసులో దూరిన ఒక ప్రధాన పత్రికకు చెందిన ఓ విలేఖరి తన స్వార్థానికి డీల్ సెట్ చేసి డబ్బులు కాజేసిన సంఘటన జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి కారకుడైన వ్యక్తి నుంచి అక్షరాల లక్ష రూపాయలు తీసుకొని మెట్ పల్లిలో ఓ పోలీసు ఉన్నతాధికారికి ఇవ్వాలని చెప్పి మోసం చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన రాజం(58) అను వ్యక్తి గత సంవత్సరం డిసెంబర్ 28న తన ద్విచక్రవాహనంపై మల్లాపూర్ నుండి గుండంపల్లికి వెళ్తున్నాడు. అదే సమయంలో మార్గం మధ్యలో కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన శివ అను వ్యక్తి టీఎస్ 21 టీ 8089 నెంబర్ గల కారుతో అజాగ్రత్తగా నడిపి రాజం వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. సంఘటనలో రాజం తీవ్ర గాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

తరువాయి 2వ పేజీలో...

## కుంభమేళాకు వెళ్లి వస్తూ..


# ఏడుగురి దుర్మరణం

### మృతులంతా హైదరాబాద్ వాసులు.. వారు ప్రయాణిస్తున్న టెంపోను రాంగ్‌రూట్‌లో ఢీకొన్న లారీ
### మధ్యప్రదేశ్‌లో జబల్‌పూర్ వద్ద దుర్ఘటన - మృతుల్లో ముగ్గురు బంధువులు, ముగ్గురు స్నేహితులు
### ఒకరు డ్రైవర్.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు - భార్య సంవత్సరీకానికి రెండ్రోజుల ముందే భర్త మృతి



హైదరాబాద్ : మహా కుంభమేళాలో పుణ్యస్నానాలకు వెళ్లిన ఏడుగురు నగరవాసులు రోడ్డు ప్రమాదం జరిగి విగతజీవులుగా తిరిగొచ్చిన ఉదంతమిది..! మృతుల్లో టెంపో ట్రావెలర్ డ్రైవర్ సహా.. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు, మరో ముగ్గురు స్నేహితులు ఉన్నారు. ఇంకో ఇద్దరు మిత్రులు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో 30వ నంబరు హైవేపై మంగళవారం ఉదయం జరిగింది. జబల్‌పూర్ పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని నాచారం, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మంది.. నాచారం కార్తికేయనగర్‌కు చెందిన స్వర్ణకారుడు సంతోషకుమార్(48), నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శశికాంత్(38), దిల్‌సుఖ్‌నగర్ మూసారాంబాగ్‌కు చెందిన గోల్కొండ ఆనంద్‌కుమార్(47), సంతోష్ స్నేహితులు, నాచారం కార్తికేయ నగర్‌కు చెందిన పాల వ్యాపారి మల్లారెడ్డి(60), శ్రీరాం బాలకిషన్, మెడికల్ దుకాణం నిర్వాహకుడు రోంపల్లి రవికుమార్(55), బ్యాంక్ ఆఫ్ బరోడా హిమాయత్‌నగర్ బ్రాంచిలో లాజిస్టిట్ మేనేజర్‌గా పనిచేసే తార్నాక గోఖలేనగర్‌కు చెందిన టి.వెంకట ప్రసాద్(49), కొత్తపేట్ న్యూ మారుతీనగర్‌కు చెందిన సుంకోజు నవీనాచారి కలిసి.. నాచారం ఎర్రకుంటలో ఉంటున్న జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం రామరాయిని బంగ్లా గ్రామస్థుడు కల్యూరి బాలరాజు (30)కి చెందిన టెంపో ట్రావెలర్(ఏపీ29 డబ్ల్యూ 1525)లో ఈ నెల 8న ప్రయాగ్‌రాజ్ వెళ్లారు.

తరువాయి 2వ పేజీలో...



## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్

# తర్జన భర్జన

మొదటి పేజీ తరువాయి...

ఆయనపై ప్రస్తుతం అనర్హత కత్తి వేలాడుతోంది. ఈ నెల 18న సుప్రీంకోర్టు స్పందనను బట్టి నిర్ణయం ఉంటుందని అంటున్నారు. ఇక వివేక్ కుటుంబానికి ఇప్పటికే ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి ఉండడం ఆయనకు అవరోధంగా మారింది. పైగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకే చెందిన ప్రేమ్‌సాగర్‌రావు.. వివేక్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మద్దతుతో ఆయన తన వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తున్నారు.

**నల్లగొండ జిల్లాతో పీటముడి..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్‌ల పేర్లపై నిర్ణయం తీసుకునే విషయంలో అధిష్ఠానం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఎస్టీ లంబాడా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని అధిష్ఠానం భావిస్తోంది. ఆ వర్గంలో సీనియర్‌గా బాలునాయకే కనిపిస్తున్నారు. అయితే అధికారంలోకి వస్తే మంత్రివర్గంలోకి తీసుకుంటామనే హామీ మేరకే రాజగోపాల్‌రెడ్డి పార్టీలో తిరిగి చేరారని, ఆ హామీని నెరవేర్చాలంటూ ఆయన పట్టు బడుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉండడం, జిల్లాకు చెందిన బాలునాయక్ రేసులో ఉండడంతో వారిద్దరిపై అధిష్ఠానం తర్జనభర్జన పడుతోంది. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి టి.రామ్మోహన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. హామీలు, సామాజిక సమీకరణలు, రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్, ఉత్తమ్‌ల అభిప్రాయాలతో ముడిపడి ఉన్నందున.. జటిలంగా ఉన్నవాటిని పెండింగ్‌లో పెట్టి, ఈ దఫా విస్తరణలో నలుగురినే తీసుకునే అవకాశం ఉందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, సీనియర్ అధికార ప్రతినిధులను అధిష్ఠానం వారంలోపే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి మూడు పేర్ల చొప్పున అధిష్ఠానానికి రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్, ఉత్తమ్ ఇచ్చినట్లు తెలిసింది. రెడ్డి, ఎస్సీ మాదిగ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాల నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్లను తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. రెడ్డి సామాజికవర్గం నుంచి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిల పేర్లు పరిశీలనకు ఇచ్చారు. ఎస్సీ మాదిగ నుంచి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. లంబాడా వర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్, టీపీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ల పేర్లు పరిశీలిస్తున్నారు. ముస్లిం మైనారిటీల నుంచి ప్రస్తుత కార్యనిర్వాహక అధ్యక్షుడు అజరుద్దీన్, నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఫిరోజ్‌ఖాన్, పార్టీ నేత ఫహీం ఖురేషీల పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

**ప్రతి జిల్లాకూ ప్రాతినిధ్యం..** ఈసారి అధికార ప్రతినిధులను పరిమిత సంఖ్యలో తీసుకోవాలన్న ఆలోచనలో ఉన్న అధిష్ఠానం.. కార్యనిర్వాహక అధ్యక్షులతోపాటుగా వారి నియామకాన్నీ జరపనుంది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకం విషయంలోనూ పార్టీ నాయకత్వం తర్జన భర్జన పడుతోంది. ప్రతి జిల్లాకూ ప్రాతినిధ్యం దక్కేలా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కూర్పు జరుగుతోంది. ఈ క్రమంలో పార్టీలోకి కొత్తగా వచ్చినవారు, పదేళ్లుగా పార్టీనే అంటిపెట్టుకున్నవారి మధ్య వివాదం నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో పార్టీపై విమర్శలు చేసి.. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనేక మంది నాయకులు ఆ తర్వాత తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమ పూర్వ పదవులు తిరిగి దక్కించుకునేందుకు వారు ప్రయత్నాలు చేస్తుండగా.. పార్టీలోనే ఉండి ఆయా పదవులు ఆశిస్తున్నవారు అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వివాదాలను పరిష్కరించేందుకు మరికొంత సమయం పట్టే ఆస్కారం ఉన్నందున.. ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకం మరికొంత ఆలస్యమయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# సీఎం రేవంత్ నిబద్ధత అభినందనీయం

మొదటి పేజీ తరువాయి...

ప్రకారమే ఇప్పుడున్న మూడు గ్రూపులకు అదే సూత్రాన్ని వర్తింపజేయాలన్నారు. ఎస్సీ కు లాల్లో అతిపెద్ద జనాభాగా ఉన్న మాదిగలకు కేటాయించిన రిజర్వేషన్ శాతంలో అన్యాయం జరిగిందన్నారు. అదే సమయంలో జనాభాలో రెండో స్థానంలో ఉండి, అభివృద్ధి చెందిన మాలలకు మాత్రం వారి జ నాభా నిష్పత్తి కంటే ఎక్కువగా కోటా ఇచ్చారని తెలిపారు.

**గ్రూపుల్లో మార్పులు చేయాలి..** గ్రూపు-1లో చేర్చిన మన్నె, కొలుపులవాండ్లు, పంబాడ, పంభాలా, ముండాల, సంబన్ కులాలు గతంలో గ్రూపు-బీ, సీలో ఉన్నాయని, వీటిని ఇప్పుడు గ్రూపు-3లో చేర్చాలని మందకృష్ణ అన్నారు. మధ్యస్తంగా లబ్ధిపొంది ఇప్పుడు గ్రూపు-2 జాబితాలో ఉన్న ఎల్లమ్మల్వార్, ఎల్లమ్మలవాండ్లు, పంచమ, పరయ కులాలు గతంలో గ్రూపు-సీ, డీలో ఉన్నాయని, వీటిని ఇప్పుడు గ్రూపు-3లో చేర్చాలని కోరారు. ఇక గ్రూపు-3లో చేర్చిన ధోర్ కులాన్ని, గ్రూప్-1లో చేర్చిన మాంగ్ గరోడి కులాన్ని గ్రూప్-2లో చేర్చాలన్నారు. ఇక గ్రూపు-3లో ఉన్న పాకి, మోటి, తోటి, రెల్లి కులాలను గ్రూపు-1లో చేర్చాలని తెలిపారు. ఎస్సీ జనాభాలో 4వ స్థానంలో ఉన్న బేడబుడ్గ, జంగం కు లానికి మరికొన్ని కులాలను కలిపి వాటి జనాభాతో ఏర్పాటుచేసిన గ్రూప్-1 విధంగానే.. జనాభాలో 3వ అతిపెద్ద జనాభా కలిగి ఉన్న నేతకాని కులానికి మహార్, హొలియదాసరితో పాటు మరికొన్ని కులాలను కలిపి గ్రూపు-3గా ఏర్పాటుచేయాలని కోరారు. ఇక సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అత్యంత ప్రయోజనాలు పొందిన మాల, వారి ఇతర కులాలను కలిపి గ్రూపు-4గా ఏర్పాటు చేయాలని సూచించారు. తీర్మానంలో ఈ సవరణలను చేసిన తరువాత వర్గీకరణకు చట్టబద్ధత తీసుకురావాలన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై సీఎం రేవంత్ నిబద్ధతను మందకృష్ణ అభినందించారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సోదరుడిగా ఉంటానన్నారు.

**అభ్యంతరాలను కమిషన్‌కు చెప్పాలి..**

ఎస్సీల వర్గీకరణ తీర్మానంలో ఉన్న లోపాల గురించి మందకృష్ణ వివరించిన అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ కోసమే అసెంబ్లీ చర్చించి, క్యాబినెట్ సబ్ కమిటీతో పాటు ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కమిషన్ ఇచ్చిన నివేదిక ను క్యాబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తద్వారా ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామన్నారు. ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఉంటే సబ్ కమిటీతోపాటు, కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వర్గీకరణకు తీర్మానం చేయాలని సీఎం రేవంత్ గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అసెంబ్లీలో కొట్లాడిన విషయాన్ని సమావేశానికి వచ్చిన ప్రతినిధులు గుర్తుచేశారు. ఈ స మావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్‌మాదిగ, మాజీ ఎంపీ వెంకటేశ్ నేత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మందకృష్ణ.. సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కాగా, ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరుల కోసం భారీ స్తూపాన్ని నిర్మించాలని మందకృష్ణ కోరారు. అందులో వారి స్మృతులతో ఒక మ్యూజియంను ఏర్పాటుచేయాలని, అందుకు హైదరాబాద్ నడిబొడ్డున 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు. అలాగే మాదిగ అమరుల కుటుంబాల్లో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం, పక్కా ఇల్లు, రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని భేటీ అనంతరం సీఎం రేవంత్‌కు మందకృష్ణ లేఖ రాశారు.

## కుంభమేళాకు వెళ్లి వస్తూ..

# ఏడుగురి దుర్మరణం

మొదటి పేజీ తరువాయి...

ఆ రోజు ఆదివారం కావడం.. రద్దీ ఎక్కువగా ఉండడంతో ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. సోమవారం పుణ్యస్నానాలు ఆచరించాక.. హైదరాబాద్ తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో టెంపోట్రావెలర్ రెండు సార్లు పంక్చర్ అయినట్లు సమాచారం. దీంతో.. కొందరు విమానంలో హైదరాబాద్ రావాలని నిర్ణయించుకుని, చార్జీలు ఎక్కువగా ఉండడంతో.. చివరి క్షణంలో విరమించుకున్నారు. మంగళవారం ఉదయం వీరి వాహనం మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ సమీపంలోని షిగోరా పట్టణానికి చేరుకుంది. అప్పటికే అంతా బాగా అలసిపోవడంతో.. వాహనాన్ని ఎక్కడైనా నిలిపి, విశ్రాంతి తీసుకోవాలనుకున్నారు.

అయితే, ఉదయం 8.30 సమయంలో.. ఎదురుగా రాంగ్‌రూట్‌లో వచ్చిన సిమెంట్ లారీ వీరి వాహనాన్ని ఢీకొంది. దీంతో డ్రైవర్ బాలరాజు, సంతోష్, శశికాంత్, ఆనంద్‌కుమార్, మల్లారెడ్డి, రవి, వెంకటప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందారు. నవీనాచారి కాలు ఫ్రాక్చర్ అవ్వగా, బాలకిషన్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వీరికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మెడికల్ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు. వీరిద్దరి పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి అధికారులు తెలిపారు. రాత్రి 10.30 సమయంలో మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియను పూర్తిచేశామని, రెండు అంబులెన్సుల్లో హైదరాబాద్‌కు తరలిస్తున్నామని చెప్పారు. తెలంగాణ, ఏపీతోపాటు.. కేంద్ర మంత్రులు ఫోన్లు చేశారని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని జబల్‌పూర్ కలెక్టర్ వివరించారు.

**టెంపోను ఢీకొన్న కారు**

ఈ ప్రమాదంలో.. టెంపోట్రావెలర్‌ను వెనక నుంచి తెలంగాణకు చెందిన ఓ కారు ఢీకొంది. అయితే.. ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడంతో.. కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.

**అనాథలైన ఇద్దరు పిల్లలు**

సంతోషకుమార్ భార్య గత ఏడాది మృతిచెందారు. రెండ్రోజుల్లో ఆమె సంవత్సరీకం ఉండగా.. కుంభమేళా వెళ్లొచ్చాక కార్యక్రమాన్ని నిర్వహించాలని సంతోష్ భావించారు. అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో.. ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. పిల్లలిద్దరూ హాస్టల్‌లో ఉంటూ.. చదువుకుంటున్నారు. వారికి సంతోష్ మరణవార్త తెలియదని, విషయం ఎలా చెప్పాలోనంటూ సంతోష్ తల్లి విలపిస్తున్నారు.

**స్వస్థలాల్లో విషాదాలు**

మృతుల్లో సింహభాగం నాచారం ప్రాంతానికి చెందినవారు కాగా.. వారి స్వస్థలాల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. సురకంటి మల్లారెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామం. కొన్నేళ్ల క్రితం మల్లారెడ్డి కుటుంబం నాచారానికి వలసవెళ్లి, పాల వ్యాపారం చేస్తూ స్థిరపడిందని గ్రామస్థులు తెలిపారు. డ్రైవర్ కల్కూరి బాలరాజు స్వస్థలమైన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం రామరాయిని బంగ్లా గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలరాజు భార్య మహేశ్వరి, పిల్లలు చంద్రనీల, యశ్వంత్ విలపిస్తున్నారు.

**సీఎం, కేంద్ర మంత్రుల దిగ్భ్రాంతి**

జబల్‌పూర్ రోడ్డు ప్రమాదం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. మృతదేహాలను హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఈ ఘటన దురదృష్టకరమైనదని వ్యాఖ్యానించారు.

# ప్రాణం ఖరీదు ‘లచ్చ’..!?

మొదటి పేజీ తరువాయి...

అయితే ఈ వ్యవహారంలో బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఓ ప్రధాన పత్రికకు చెందిన విలేకరి డీల్ సెట్ చేసినట్లు సమాచారం. బాధిత కుటుంబానికి తెలియకుండా ప్రమాదానికి కారకుడైన వ్యక్తి నుంచి సదరు విలేఖరి రూ. లక్ష తీసుకున్నట్టు సమాచారం. ఆ డబ్బులు మెట్ పల్లిలో పనిచేస్తున్న ఓ పోలీసు ఉన్నతాధికారికి ఇవ్వాలని చెప్పి తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే సదరు డబ్బులు ఆ ఉన్నతాధికారి ఇవ్వకుండా ఆ విలేకరే నొక్కేసిన్నట్టు తెలిసింది. కాగా తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు సదరు అధికారి దగ్గరకు వెళ్లి వేడుకోగా, అసలు విషయం బయటపడింది. మెట్ పల్లి డివిజన్ పరిధిలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అక్రమదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అధికారికి అక్రమ వసూలు విషయం ఆయన చెవిలో పడడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. తన పేరు చెప్పి అక్రమ వసూళ్ళకు పాల్పడిన ఘటనపై బాధితుల నుండి ఆరా తీయగా నిజమని తెలియడంతో సదరు అధికారి సదరు విలేకరిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇది తెలుసుకున్న విలేకరి మధ్యవర్తుల ద్వారా డబ్బులు తిరిగిచ్చేలా అధికారికి రాయబారం కూడా పంపినట్లు విశ్వసనీయ సమాచారం. తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన బాధితులు బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోవడానికి సదరు విలేఖరే కారణమని, డబ్బులు అతనే చెల్లించాలంటూ పంచాయతీ కూడా పెట్టి హెచ్చరించిన సందర్భాలు ఉన్నాయి. అవినీతిపరులు, అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతూ పరుగులు పెట్టిస్తున్న అధికారి పేరు చెప్పి ఓ విలేఖరి అక్రమ వసూళ్లకు పాల్పడడం సభ్య సమాజానికి సిగ్గుచేటులా మారింది. అయితే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు పోవాలి

**- తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి**


**- మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**




హనుమకొండ ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ అంబేద్కర్ భవన్ లో మంగళవారం మోషన్ జూనియర్ కాలేజ్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమైనదన్నారు. విద్యార్థి యొక్క జీవితాన్ని మలుపు తిప్పే సమయం ఇంటర్మీడియట్ లోనే ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే ప్రయత్నం ఈ ఇంటర్మీడియట్ దశ నుండే ప్రారంభించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలంటే ప్రతి విద్యార్థి ఇప్పటినుండి క్రమశిక్షణతో, సమయపాలనతో, ప్రణాళిక బద్ధకంగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ తన గేయాలతో విద్యార్థులను అలరించారు. ప్రముఖ సైకాలజిస్ట్ బరుపాటి గోపి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పెద్దల పట్ల గౌరవంతో ఉండాలని, విద్యార్థి దశలో దురాలోచనలకు దూరంగా ఉండాలని, ఈ దశ లో క్రమశిక్షణతో కూడిన విద్యను ఎవ్వరు నేర్చుకుంటారో వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు. పరీక్షల సమయంలో మానసిక ఆందోళన చెందకుండా ఎలా ఉండాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజ్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూజ్ కుమార్, సొహెయల్ కథ్యాల్, రామన్, ప్రదీప్ పట్నాయక్, అవినాష్, సురేందర్, సుధాకర్, కాలేజీ సిబ్బంది రాజు, అరుణ్, శనిగరపు సుమన్, శశి, శివ, నాగరాజు, రవీందర్, రచ్చ కుమార్, అరుణ, శిల్ప, ధరణి, మౌనిక, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ -2025 లో షైన్ ప్రభంజనం



G. Vikas (App. No. 250310488959) **98.59**

P. Sri Mahesh (App. No. 250310030686) **97.23**

Ch. Srithan (App. No. 250310037884) **96.04**

హనుమకొండ ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ షైన్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్-2025 ఫలితాలలో 98.59 పర్సంటైల్ సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, రాజేంద్ర కుమార్, మూగుల రమేష్ లు మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్, అడ్వాన్స్, నీట్ లో అత్యుత్తమ మైనటువంటి శిక్షణను వరంగల్ లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సాధించిన జి.వికాస్ -98.59 (250310488959), పి.మహేష్ -97.23 (250310030686), సి.హెచ్. శ్రీతన్ - 96.04(250310037884) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 29 మంది విద్యార్థులు 90.0 పర్సెంటైల్ పైగా ఫలితాలు సాధించారని ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మేటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ IIT కో-ఆర్డినేటర్ రమేష్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపల్స్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా

హనుమకొండ ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి




ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు, ఐసీఈయూ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు కార్యాలయం ముందు “లంచ్ అవర్ డెమాన్స్ట్రేషన్స్ చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ICEU వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కామ్రేడ్ బి శ్రీహరి మాట్లాడుతూ ఎల్ఐసి లో పదవీ విరమణ చేసే ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

అదే రీతిలో ఎల్ఐసి లో ఉద్యోగాల నియామాకాల ప్రక్రియ జరగడం లేదని పెరుగుతున్న పోటీని తట్టుకోవాలి అంటే ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఎల్ఐసి లో వెంటనే 3&4 క్యాడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎల్ఐసి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ పోటీ ప్రపంచంలోనే కస్టమర్ల ఆశలకు అనుగుణంగా పనిచేయడానికి వీలవుతుందన్నారు. అదేవిధంగా AIIEA, 1951 లో కార్మిక సంఘంగా ఆవిర్భవించి, ఎల్ఐసి పటిష్టతకై అహర్నిశలు పోరాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పాటుపడుతున్న AIIEA ను గుర్తింపు సంఘంగా ఎల్ఐసి యాజమాన్యం గుర్తించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం వరంగల్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం సుబ్రమణియన్ కలిసి, AIIEA ప్రధాన డిమాండ్ లు అయినటువంటి క్లాస్ త్రీ అండ్ ఫోర్ క్యాడర్లలో రిక్రూట్మెంట్ వెంటనే చేపట్టడం గూర్చి వివరించడం జరిగిందని అలాగే ఎల్ఐసి లో సత్వరమే ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు గుర్తింపు నివ్వాలని పేర్కొంటూ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. కేంద్రస్థాయి ఎల్ఐసి యాజమాన్యానికి ఇట్టి వినతిని చేరవేయవలసిందిగా ICEU వరంగల్ డివిజన్ నాయకత్వం సీనియర్ డివిజనల్ మేనేజర్ ను అభ్యర్థించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ICEU వరంగల్ డివిజన్, జాయింట్ సెక్రటరీలు కామ్రేడ్ కె నాగభూషణం, కామ్రేడ్ ఏ చంద్రశేఖర్, డివో బేస్ యూనిట్ ప్రెసిడెంట్, కామ్రేడ్ సంధ్యారాణి, కామ్రేడ్ కళ్యాణి, కవిత రవిరాజ్, పద్మజ, సుమ, స్వరూపారాణి, వెంకటరమణ, మోడం వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి, శీలం యాదగిరి , కామ్రేడ్ శ్యాంసుందర్ మరియు ఇతర సీనియర్ కామ్రేడ్స్ పాల్గొన్నారు.

# విచారణలో పట్టు.. వీడనున్న గుట్టు!



కుక్కునూరు: వైకాపా హయాంలో రూ.13 కోట్ల విలువైన రాయితీపై అందించిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల గుట్టును అధికారులు విప్పను న్నారు. అవి క్షేత్ర స్థాయిలో ఉన్నాయో.. లేవో పరిశీలించి నివేదిక అం దజేయాలని ఎన్డీయే ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత నెలలో అధికారులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. చాలాచోట్ల లబ్ధిదారుల వద్ద అవి లేవని తేలింది. నిబంధనల ప్రకారం రైతుభరోసా కేంద్రాల్లో ఉంచి,అవసరమైన రైతులకు తక్కువ ధరకు అద్దెకి వ్వాలన్నది నిబంధన. కానీ లబ్ధిదారులంతా వైకాపా నాయకులు కావడంతో ట్రాక్టర్లు సహా పరికరాలన్నీ వారి ఇళ్లకే చేరాయి. కొన్నిచోట్ల ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన వాటిని బినామీల పేరుతో చేజిక్కించుకున్నట్లు తేల్చారు. 10శాతం చెల్లిస్తే చాలు.. ధరలో కేవలం10శాతం చెల్లిస్తే చాలు ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అప్పట్లో అప్పగించారు. ఇందులో 50 శాతం బ్యాంకు రుణం, 40 శాతం ప్రభుత్వ రాయితీగా ఉంది. పూర్తి లాభసాటి వ్యవహారం కావడంతో నాయకులే లబ్ధిదారులయ్యారు. నిబం ధనలు పాటించాల్సిన వ్యవసాయ శాఖ అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గింది. ఇదీ లక్ష్యం.. రైతు సేవా కేంద్రాల(గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు) పరిధిలో కస్టమ్ హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పథకం అమలు చేశారు. అయిదు నుంచి 8 మంది వరకు రైతులతో సంఘాలు ఏర్పాటు చేసిఒక్కో దానికి రూ.15 లక్షలవిలువైన పరికరాలు అందించారు. ట్రాక్టర్లతో పాటువీల్ చక్రాలు, దుక్కి యంత్రాలు, వరి, మొక్కజొన్న నూర్పిడి యంత్రాలు, కోత మిషన్లు, ట్రాక్టర్ల ట్రక్కులు, రోట వేటర్లు, వివిధ రకాల స్ప్రేయర్లు, ఇతర పరికరాలు అందించారు. అవి చాలావరకు చేతులు మారినట్లు తెలుస్తోంది. అప్పట్లో వైకాపా నాయకులు సిఫార్సు చేసిన వారికే అందిం చారన్నది నిర్వివాదాంశం. ఇప్పుడు ఆ వివరాలన్నీ తమ నివేదికలో ప్ర భుత్వానికి అందించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

# జాతీయ రహదారికి కొత్తరూపు



భీమవరం:పశ్చిమగోదావరి జిల్లాలో ఆకివీడు నుంచి దిగమర్రు వరకు విస్తరించి ఉన్న 165వ నంబరు జాతీయ రహదారి రూపురేఖలు త్వరలో మారబోతున్నాయి. పేరుకు జాతీయ రహదారే అయినా ఎంతో ఇరుకుగా, భారీ మలుపులతో ఉండే ఈ మార్గం ప్రమాదాలకు నిల యంగా మారింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు అభివృద్ధిని గాలికొదిలేశారు. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు అధికారం చేపట్టాక ఈ మార్గంపై దృష్టి పెట్టింది. నాలుగు వరుసల మార్గంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఈ రహదారి అభివృద్ధిపై గతంలోనే నిధులు మంజూరయ్యాయి. కానీ తొలుత చెప్పినట్లు కాకుండా ఈ మార్గాన్ని అడ్డగోలుగా మళ్లించారంటూ భీమవరం ప్రాంతానికి చెందిన కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

అప్పటి నుంచి పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోగా నిధులు కూడా వెనక్కి మళ్లాయి. తాజాగా రూ.1200 కోట్లు మంజూరుకావడంతో త్వరలోనే ఈ పనులు పట్టాలె క్కనున్నాయి. 'జాతీయ రహదారిని వేగంగా అభివృద్ధి చేసి అందుబా టులోకి తేవాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. నిధులు సిద్ధంగా ఉన్నందున వచ్చే మార్చి నాటికి ఈ ప్రక్రియను టెండర్ల దశకు తీసుకెళ్లేలా కృషి చేస్తున్నాం' అని ఎన్‌హెచ్ ఈఈ సంజీవరాయుడు తెలిపారు.

# పంచాయతీలకు జవసత్వాలు



ఏలూరు :ఎన్డీయే ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి చేయూత అందిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులను కోతలు లేకుండా విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలో 937 గ్రామ పంచాయతీలు ఉండగా 2023-24 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం రెండో విడత టైడ్ గ్రాంటు కింద రూ.22.64 కోట్లు విడుదల చేసింది. జనాభా, ప్రాంతం వారీగా గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్తులకు 15, జిల్లా పరిషత్తుకు 15శాతం చొప్పున అంద జేస్తారు. ఇలా వినియోగించుకోవచ్చు.. బేసిక్ గ్రాంటు ఏటా రెండు దఫాలుగా విడుదలవుతుంది. గత ప్రభుత్వంలో ఆగిన రెండో విడత నిధులను ఎన్డీయే ప్రభుత్వం రాగానే విడుదల చేసింది. మేజరు పంచాయ తీలకు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు, మైనర్ పంచాయతీలకు రూ.90 వేల నుంచి రూ.3 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది. వీటితో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల పనులు, మొక్కల పెంపకం, విద్యుత్తు బిల్లుల చెల్లింపులు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు, పశు వైద్యశాలల నిర్వహణ చేపట్టడానికి వీలుంటుంది. ఈ- పంచాయతీల అప్ గ్రేడ్‌కు నిధులు వెచ్చించవచ్చు. శ్మశాన వాటికల బాగుకు వాడుకునే వెసులుబాటు ఉంది. గ్రామాల్లో చేతి పంపులు, పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరా, వాన నీటి సంరక్షణ చర్యలు చేపట్టడానికి నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. పల్లెలకు ఆర్థిక పరిపుష్టి.. మూడున్నర సంవత్సరాలుగా సర్పంచులు నిధుల మంజూరుకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశారు. అయినా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్రం విడుదల చేసిన నిధులను వివిధ పథకాలకు దారి మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేశారు. సర్పంచులను ఉత్సవ విగ్రహాల్లా మార్చేశారు. ఎన్డీయే అధికారంలోకి రావడంతో పంచాయతీలకు జవసత్వాలు వచ్చాయి. నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది. గ్రామాల అభివృద్ధికి అవకాశం.. గ్రామాల అభివృద్ధి, మౌలిక స దుపాయాల కల్పనకు ఆర్థిక సంఘం నిధులు ఉపయోగపడతాయి. పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు. జనాభా ప్రాతిపదికన ప్రతి పంచాయతీకి నిధులిస్తాం. సర్పంచులు వాటిని సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి.

# పొదుపు సంఘాల్లో ఆన్‌లైన్ చెల్లింపులు

కొయ్యలగూడెం:పోలవరం మండలంలోని ఓ గ్రామంలో రెండు నెలల కిందట పొదుపు సంఘం మహిళలు కట్టమని ఇచ్చిన రుణ వాయిదా లను సక్రమంగా చెల్లించకుండా సంబంధిత ప్రతినిధులు దుర్వినియోగం చేశారన్న అనుమానంతో ఆ సభ్యులు ఆందోళన చేయాల్సి వచ్చింది. రెండేళ్ల కిందట కొయ్యలగూడెం మండలంలోని ఓ గ్రామంలో అదే తరహా ఆరోపణలొచ్చాయి. ఇకపై ఇటువంటి అక్రమాలకు చోటు లేకుండా సభ్యుల ఖాతాల నుంచే రుణ వాయిదాలు చెల్లించేలా డీఆర్డీఏ చర్యలు చేపట్టింది. స్త్రీనిధి రుణాలకు సంబంధించి వాయిదాల చెల్లింపుల కోసం డీఆర్డీఏ యంత్రాంగం పొదుపు సంఘాల మహిళలకు పేటీఎం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తోంది. తద్వారా రుణ గ్రహీతలు చెల్లించిన సొమ్ములు పక్కదారి పట్టకుండా అక్రమాలను నిరోధించవచ్చని భావిస్తోంది.

ఏలూరు జిల్లాలో ప్రయోగాత్మక పరిశీలన కోసం ఒక్కో మండలానికి అయిదారు చొప్పున మొత్తం 90 యంత్రా లను అధికారులు సరఫరా చేశారు. క్షేత్ర స్థాయిలో జరిగే సమావేశాల్లో ఏపీఎంలు, సీసీలు పొదుపు సంఘాల మహిళలకు పేటీఎం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పొదుపు సంఘాల మహిళల రుణ వాయిదాలను నేరుగా బ్యాంకు ఖాతాలకు చెల్లించకుండా వీవోఏలకు కట్టడం పరిపాటిగా వస్తోంది.

# గురుకులాలకు అసౌకర్యాల మకిలి

ఏలూరు:గురుకుల పాఠశాలలు, కళాశాలలకు అసౌకర్యాల మకిలి పట్టింది. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలతో ఎటు చూసినా సమస్యలే. చాలీచాలని తరగతి గదులు, నాణ్యత లేని ఆహారం, ఏళ్లుగా పెంచని మెస్‌ఛార్జీలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉం ది.గురుకులాల్లో కొన్ని చోట్ల తరగతులు, మరికొన్ని చోట్ల వసతి గృహాలు సరిపోవడం లేదు. జంగారెడ్డిగూడెంలో అయిదో తరగతి నుంచి ఇంటర్ వరకు 500 మంది ఉన్నారు. తరగతి గదులతోపాటు 80 మంది విద్యార్థినులకు వసతి కల్పించేందుకు రెండు డార్మెటరీల నిర్మాణం చేపట్టారు. నిధుల సమస్యతో రెండేళ్లుగా పనులు నిలిచాయి. రూ.50 లక్షల వరకు బిల్లులు బకాయిలున్నట్లు తెలుస్తోంది. కనీస వసతులు లేకుంటే ఎలా?.. గురుకులాల్లో కనీస వసతుల్లేక విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నూజివీడు, పెదవేగి, వట్లూరులో మరు గుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. మరుగుదొడ్లకు తలుపులు, గొళ్లేలు లేనందున ఇబ్బందులు పడుతున్నారు. ఆట స్థలాలు లేక క్రీడలకు దూరంగా ఉంటున్నారు. పారిశు ద్ధ్య నిర్వహణ ఏజెన్సీకి అప్పగించగా వారు చీపుర్లు, ఇతర పారిశుద్ధ్య సామగ్రి కూడా సమకూ ర్చడం లేదు. పెనుగొండలో 480 మంది విద్యార్థులకు 36 మరుగు దొడ్లు ఉన్నందున నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. రెండు జిల్లాల్లో 74 మంది వంట మనుషులకు గాను 50 మంది మాత్రమే ఉన్నారు. పెనుగొండ గురుకులంలో మొత్తం 480 మంది ఉంటే 10 తరగతి గదులు మాత్రమే ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చింతలపూడిలో వసతి గృహం, కళాశాలకు భవనం నిర్మాణం తలపె ట్టగా 70 శాతం మాత్రమే పూర్తయింది. పూర్తయిన గదుల్లో వసతి కల్పిస్తూ తరగతులు నిర్వహిస్తున్నారు.

# సామాజిక ప్రయోజనమే లక్ష్యంగా..



పెదకాకాని: విభిన్న నైపుణ్యాలు ఉన్న సారూప్య వ్యక్తులను ఒకచోట చేర్చడం ద్వారా జట్టులో సహకార స్ఫూర్తిని పెంపొందించడం, కష్టమైన సమస్యలను సృజనాత్మకంగా ఆలోచించి వినూత్న పరిష్కారాలు కనుగొనడం, అత్యుత్తమ సామర్థ్యాన్ని అందించడానికి ప్రేరేపించే పోటీ వాతావరణాన్ని సృష్టించడం ఎంతో అవసరం. ఈ లక్షణాలను చిన్న వయసులోనే విద్యార్థుల్లో కలిగించాలనే నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టింది నంబూరులోని వివా-వీవీఐటీ యాజమాన్యం. ఇందులో భాగంగా వివా పాఠశాలలోని 13 మంది విద్యార్థులు, జర్మనీ న్యూరెంబర్గ్ నగరానికి చెందిన ఓం విశ్వవిద్యాలయ పరిధిలోని డ్యూరర్, మార్టిన్ బెహం పాఠశాలలకు చెందిన 13 మంది విద్యార్థులతో మేకథాన్-24 కార్యక్రమం జరిగింది. వివా పాఠశాల ఉపాధ్యాయులు ఎ.కనకమాధవి, వై.ప్రసాదరావు, విద్యార్థులతో కలిసి జర్మనీ వెళ్లారు. విద్యార్థుల్లో పరిశీలనాదృష్టి, సాంస్కృతిక సమ్మేళనం, పరస్పరం ఆలోచనలు ఇచ్చిపుచ్చుకోవడం వల్ల ప్రత్యక్ష పరిజ్ఞానం లక్ష్యంగా మేకథాన్-24 మొత్తం మూడు దశలుగా విభజించారు. ఎంపికైన విద్యార్థులు ముందుగా ఆన్‌లైన్ వేదికగా తమ ఆలోచనలు పంచుకున్నారు. తాము రూపొందించేవి మానవాళికి ఉపయోగపడాలనే లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రెండో దశలో వివా విద్యార్థులు జర్మనీకి వెళ్లొచ్చారు. అక్టోబరులో జర్మనీ విద్యార్థులు ఇక్కడకు రానున్నారు. దీంతో ఈ ప్రాజెక్టు ముగుస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మూడు నమూనాలు(ప్రోటోటైప్స్) రూపొందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా గతిశక్తిని విద్యుత్తు శక్తిగా మార్చి పాదరక్షలు రూపొందించడం(ఎకో మోషన్ షూస్), కళ్లు లేనివారు ట్రాఫిక్‌లో ఉన్నప్పుడు అప్రమత్తం చేసే సాంకేతికతను ఉపయోగించే చేతి కర్ర(స్టిక్), సైకిల్ తొక్కేటప్పుడు నాడి(పల్స్) ఆధారంగా సైకిల్ వేగాన్ని నియంత్రిస్తూ, నాడి వేగాన్ని అదుపులో ఉంచే పెడల్‌ను రూపొందించడం లక్ష్యాలు. సాంకేతిక అంశాలతో పాటు జర్మనీ వెళ్లడం వల్ల అనేక విషయాలు తెలుసుకున్నాం. ఒక్కొక్కరం ఒక్కో జర్మనీ విద్యార్థులతో కలిసి వారి ఇళ్లల్లోనే ఉన్నాం.పాటు ఎక్కువగా నడిచే అలవాటు కారణంగా వారికి శారీరక దారుఢ్యం ఎక్కువని గ్రహించాం. శాకాహారం, మాంసాహారం రెండూ వారి దినచర్యలో భాగం. పురుగు మందులు వాడని తాజా ఆహారాన్ని తీసుకుంటారు. జర్మనీ భాష కొద్దిగా నేర్చుకున్నాం. ప్రోగ్రామింగ్, కోడింగ్ అంశాల్లో అవగాహన ఏర్పడింది. జర్మనీ నియంత హిట్లర్‌కు అత్యంత ఇష్టమైన న్యూరెంబర్గ్‌లోని ప్యాలెస్ ఆఫ్ జస్టిస్, నాజీ పార్టీ ర్యాలీ మైదానం, తదితర చారిత్రక ప్రదేశాలు చూశాం.

# ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

కల్లూరు: వివిధ అంశాల్లో తీర్చిదునిస్తోంది. శిక్షణతో సరిపెట్టక అర్హులైనవారికి రుణాలిచ్చి తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే వేలాది మంది శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి సాధించడం విశేషం. కర్నూలు నగరంలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను 2003లో ప్రారంభించారు. అప్పటినుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10, 13, 30 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమయంలో వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రతి నెలా ఏదో ఒక రంగంలో తర్ఫీదు ఇస్తుంటారు. యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసి స్వయం ఉపాధి కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశం. సంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు 8,788 మందికి శిక్షణ ఇచ్చారు. ఇందులో పురుషులు 2,291 మంది, మహిళలు 6,497 మంది ఉన్నారు. 2,401 మందికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించారు. పురుషులకు ద్విచక్రవాహన మరమ్మతులు, సర్వీసింగ్, చరవాణుల రిపేరు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రికల్ హోం వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, ఎలక్ట్రికల్ మోటారు రీవైండింగ్, టైలరింగ్, డ్రస్ డిజైనింగ్ ఫర్ మెన్, సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టలేషన్ సర్వీసింగ్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, పాడిపరిశ్రమ, వర్మీ కంపోస్టు తయారీ, గొర్రెల పెంపకం తదితర వాటిపై శిక్షణ ఇస్తారు. మహిళలకు టైలరింగ్, డ్రస్ డిజైనింగ్, బ్యూటీషియన్, పెళ్లికుమార్తె మేకప్, మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం, ఫ్యాబ్రిక్, పెయింటింగ్ తదితర వాటిల్లో శిక్షణ ఉంటుంది. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఆయా వృత్తిలో శిక్షణ పొందాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏఏ రంగాలలో శిక్షణ



ఇస్తారో సంస్థ ప్రతినిధులు ముందుగా పత్రికా ప్రకటనల ద్వారా, గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా, ఆయా ప్రభుత్వ శాఖలు, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం ఇస్తారు. మరిన్ని వివరాలకు కల్లూరు తహసీల్దారు కార్యాలయం సమీపంలోని సంస్థ కార్యాలయంలో ప్రతినిధులను సంప్రదించవచ్చు. సంస్థలో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు జరుగుతుంటాయి. తూతూమంత్రంగాకాక వృత్తిపై పట్టు సాధించేలా ఉంటుంది. ప్రాక్టికల్స్ సైతం నిర్వహిస్తారు. అందులో ఉత్తీర్ణత సాధిస్తే ధ్రువపత్రం ఇస్తారు. దీనిద్వారా బ్యాంకుల నుంచి రుణం పొంది స్వయం ఉపాధిలో రాణించేందుకు అవకాశముంటుంది. ఆసక్తి కలిగిన వారికి రుణాలు మంజూరు చేయించి ఆర్థిక తోడ్పాటు అందిస్తుంటారు. దీంతోపాటు శిక్షణ పూర్తైన తర్వాత యువతకు.. ఆయా వృత్తులకు సంబంధించిన కిట్లను సైతం ఉచితంగా అందజేస్తున్నారు.

# రవాణా ఛార్జీలపై భరోసా

కాకినాడ : ఏకీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) ప్రాజెక్టుల పరిధిలో సెక్టార్లవారీగా అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించే సూ పర్‌వైజర్లకు రవాణా ఖర్చులు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించడంపై వారిలో ఆనందం వ్యక్తమవుతోంది. ఇందుకు మా ర్గదర్శకాలను రూపొందించాలని ఇటీవల కలెక్టర్ల సమావేశంలో సీఎం చెప్పడంపై ఆశాభావంతో ఉన్నారు. గత ఐదేళ్లుగా రవాణా ఛార్జీల భారంతో ఇబ్బందులు పడుతున్న సూపర్‌వైజర్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో 23 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లోని 5,268 అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను 206 మంది సూపర్‌వైజర్లు నిర్వహిస్తున్నారు. సెక్టారు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలను నెలకోసారి సందర్శించి చిన్నారులు, కిశోరబాలికలు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న సేవలు, పోషణ్ అభియాన్ అమలును పరిశీలించాలి. పోషకాహారలోపం ఉన్న లబ్ధిదారుల జాబితాలను తనిఖీ చేయాలి. పిల్లల సరైన వయసును అంచనా వేయడంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేయడం, చిన్నారుల బరువు తూకం పద్ధతులు, వారి పెరుగుదల వివరాల నమోదు దస్త్రాలను పరిశీలించి అవస రమైన సూచనలు చేయాలి. గ్రామస్థాయిలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్ర మాల్లో భాగస్వాములవుతారు. బాల్యవివాహాలు జరుగుతున్న సమాచారం తెలిసిన వెంటనే అక్కడకు చేరుకుని, నిలుపుదల చేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. ఒక్కో సెక్టారు పరిధిలో 20 నుంచి 30 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యమే ఉండదు.ఆటోల్లో అధిక ఛార్జీలు చెల్లించి కేంద్రాలకు చేరుకోవాల్సిన పరిస్థితి.

కొన్ని పల్లెలకు వెళ్లడానికి ఆటో సదుపాయం కూడా ఉండదు. సొంతంగా ఆటో ఏర్పాటు చేసుకోవడం లేదా ద్విచక్ర వాహనంపై వెళ్లాల్సిందే. వేతనంలో 10 శాతం వరకు రవాణా ఖర్చులకు కేటాయించాల్సి వస్తోందని చెబుతున్నారు.కొరత కారణంగా అదనంగా మరో సెక్టారు పర్యవేక్షణ బాధ్యత చేపట్టిన వారికి మరింత ఖర్చవుతుంది. గ్రేడ్ల ఆధారంగా ఒక్కో సూపర్‌వైజరుకు రూ.650 నుంచి రూ.850 వరకు రవాణా ఛార్జీలు అవసరమవుతున్నాయని వారు చెబుతున్నారు.

# అన్నదాతలూ త్వరపడండి..

కొవ్వూరు:విపత్కర పరిస్థితుల్లో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొస్తున్నాయి. పంట దెబ్బతింటే తగిన సాయం చేయాలన్న సంకల్పంతో ఈ -క్రాప్ (పంట నమోదు) ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. యూనిఫైడ్ డిజిటల్ ప్లాట్‌ఫాం (యూడీపీ)లో నమోదు చేయిస్తోంది. తొలకరి పంట నుంచి ఈ-యాప్‌లో సమగ్ర వివరాలను నిక్షిప్తం చేస్తున్నారు. జిల్లాలో 3,10, 254 ఎకరాలకు 1,75,304 ఎకరాలకు నమోదు పూర్తయ్యింది. తొలుత రైతు సేవా కేంద్రాల్లో పంట వివరాలు వ్యవసాయ సిబ్బందికి తెలియజేసి వివరాలు నమోదు చేయించాలి. సాగు చేసిన పంట రకం, విస్తీర్ణం, సర్వే నెంబరు, పాసు పుస్తకం, ఆధార్, చరవాణి సంఖ్య ఇవ్వాలి. వీటి ద్వారా భూమి జియో ఫెన్సింగ్ అవుతుంది. రైతు సేవా కేంద్రాల సిబ్బంది పొలానికి వెళ్లి పంట ఫొటోలు తీసి ఈ-పంటలో నమోదు చేస్తారు. ఆపై ధ్రువపత్రం రైతు చరవాణికి వస్తుంది. దీని ఆధారంగా పంట నష్టపరిహారం, రాయితీలు పొందడానికి వీలవుతుంది. లబ్ధి అందకుంటే ఉన్నతాధికారులను ప్రశ్నించడానికి వీలవుతుంది. దీ రాయితీ ఎరువులు, పెట్టుబడి రాయితీ, రైతు పథకాలకు అర్హులవుతారు. క్షేత్రస్థాయిలో పారదర్శక రీతిలో సాగు విస్తీర్ణం, పంట వివరాలు నమోదవుతున్నాయి.

SOUTH CENTRAL RAILWAY
Follow us on X @SCRailwayindia
Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

**e-Tender Notice Nos.C/E.29/Elec/M/SC/31/TF/ROB-RUB/PA/OT/2024-25 Dt.10.02.2025** PUB/0139

For and on behalf of President of India, the undersigned invites e-tender for the given below work up to 15.00 hours on 03-03-2025

**S.No.:** 01 **e-Tender No.:** etenderNo. C/E.29/Elec/M/SC/31/TF/ROB-RUB/PA/OT/2024-25 etender No.E-M-SC-31-OT-2024-25 **Name of work :** Secunderabad Division Electrical Maintenance Department: Schedule A-SC-Division-PDPL-NZB Section: New Crossing station in between ARMU-NZB at KM 162 to 164. Schedule B - (i) Replacement of LC60 with RCC box(RUB) DPR Sanction proposals @ Km:118/13-14 between HBU-BHLK in DEN/West/SC jurisdiction (ii) Replacement of LC39 with RCC box(RUB) DPR Sanction proposals @ Km:82/11-12 between MTV-BIDR in DEN/West/SC jurisdiction (iii) Replacement of LC20 with RCC box(RUB) DPR Sanction proposals @ Km:38/12-13 between Marpalli-Kohir in DEN/West/SC jurisdiction (iv) Replacement at Tress pass Loc 71/2-3 with RCC box(RUB) DPR Sanction proposals in SC jurisdiction (v) Replacement at Tress pass Loc 256/7-8 with RCC box(RUB) DPR Sanction proposals in SC jurisdiction (vi) Replacement of LC8 with RCC box(RUB) DPR Sanction proposals @ Km:10/5-6 between VKB-SSPD in DEN/West/SC jurisdiction and (vii) Improvements to facilities in LC3 RAJURA. Schedule C- (i) Raising of PF-01 from ML to HL and Provision of New FOB at Kalgupur (KCP) (ii) Rehabilitation of Station building at JANWAL (JOA) station (iii) Rehabilitation of Station building at HER station and (iv) SEM-Improvements to Platform fencing and provision of COP on PF-1 at Seram (v) Raising of PF-01 from ML to HL at Halbarga (HBU). Schedule D - (i) Provision of Toilet, Water Taps and COP for Divyangjan on Platform-1 at Cherlapalli Station (ii) Provision of Pathways, Water Taps and COP for Divyangjan on Platform 2&3 at Cherlapalli Station and (iii) Provision of Pathways, Water Taps and COP for Divyangjan on Platform 4&5 at Cherlapalli Station -Electrical arrangements. **Tender Value (₹):** 2,86,55,219.50/- **EMD (₹):** 2,93,300/- **CTF (₹):** 0.00 **Completion period:** 6 Months

**Sr.Divisional Electrical Engineer (M)/Secunderabad**

**No.NW/148/WIII/Tender notice/2024-25 Dt.10.02.2025** PUB/0143

The details of the tender which is already uploaded at **www.ireps.gov.in**

**S.No.:** 01 **Tender No.:** T-202425-2-076 **Authority:** Co-ord **Description of the work :** SW-I:- Nanded Division - Manmad-Mudkhed section (i) CTR(S) of exg 52kg(SH) rails on PSC5(SH) sleepers 1540 Nos/km density with new 60 Kg R260 grade rails (LWR) on Wider PSC(New) sleepers 1660 Nos./Km including recoupment and increasing of ballast cushion to 300 mm and deep screening of ballast for a total length of 4.373 km and (ii) Manmad-Mudkhed section - TRR(S) of exg. 52kg(SH) rails on PSC6(SH) sleepers M+7 density with 60Kg(SH) rails (LWR) for a length of 2.165 km. (sanctioned locations enclosed as Annexure) (Project ID: 11.04.31.24.3.53.013 & PB Item No. 156 of 2024-25) SW-II:- Nanded Division:- Manual Deep screening of Loop Lines in yards under Sr.DEN/NE/NED.(13.500Kms) LSWP 2023-24 vide Project ID: 11.04.31.23.4.53.006 **Tender value in (₹):** 17352231.92 **Earnest money in (₹):** 236800.00 **Cost of tender form in (₹):** 0 **Completion period:** Twelve Months

**S.No.:** 01 **Tender No.:** T-202425-2-076 **Similar nature of work (for costing above 50 lakhs):** Any Railway track work including track maintenance work.

The above tender will closed on 10.03.2025 at 15.00 Hrs.

A0180 **Sr. DEN/Co-ord/Nanded**

**For further tender conditions / details and for downloading the tender documents, Please visit website at https://www.ireps.gov.in or www.scr.indianrailways.gov.in**

SOUTH CENTRAL RAILWAY
Follow us on X @SCRailwayindia
Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

**TENDER NOTICE No. 04 to 07_DRM_W_HYB_25 Dt.10/02/2025** PUB/0144

On behalf of the President of India, Divisional Railway Manager/Works, Hyderabad Division, South Central Railway, Secunderabad invites Open Tenders for the following works through **e-procurement** up to 15.00 hours of **03/03/2025**.

**Tender No.:** 04_DRM_W_HYB_25 **Name of the work :** Hyderabad Division: Secunderabad-Dhone Section (UP,DN & SL): Through Turnout rails Renewal (FS+TWS+WCMSC)- 1in 8.5- 25 Sets & 1in 12-22 Sets, and Through Turnout rails Renewal (CS+CMSC)- 1in 8.5- 5 Sets & 1 in 12-1 set. **Approx Value (₹):** 19529707 **EMD (₹):** 247700

**Tender No.:** 05_DRM_W_HYB_25 **Name of the work :** A) Secunderabad - Dhone - " Repairs to Side drains at CTR locations." B)Secunderabad-Dhone - "Provision of water supply arrangements to machine sidings" and "Repairs to Ballast Retaining wall" **Approx Value (₹):** 16721610 **EMD (₹):** 233600

**Tender No.:** 06_DRM_W_HYB_25 **Name of the work :** SECUNDERABAD - DHONE section: Gollapalli ballast Depot: Supplying and stacking of 50mm gauge hard and durable machine crushed stone ballast to railway's specifications at Gollapalli ballast Depot (Depot Collection) and loading the same in to railway hoppers / traffic ballast wagons by mechanical means.(Qty:52200 Cum) **Approx Value (₹):** 52704252 **EMD (₹):** 413500

A0188 **Divisional Railway Manager, Works, Hyderabad**

**For further tender conditions / details and for downloading the tender documents, Please visit website at https://www.ireps.gov.in or www.scr.indianrailways.gov.in**

## ప్రాథమిక పాఠశాల కు బీరువా బహుకరించిన డాక్టర్ తోడుపునూరి చంద్రశేఖర్



ఎండపల్లి, ఫిబ్రవరి 11 : (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాల కు డాక్టర్ తోడుపునూరి చంద్రశేఖర్ బీరువాను బహుకరించారు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల క్రమ శిక్షణ కు పెట్టింది పేరు ప్రధానోపాధ్యాయు లు ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పనిచేయడం వలన తెలంగాణ రాష్ట్రంలోనె ఉత్తమ పాఠశాల గా నిలిచిందని సోషల్ మీడియా ద్వారా గుల్లకోట ప్రాథమిక పాఠశాల లో జరుగు తున్న అనేక కార్య క్రమాలను చూసి ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించ దలిచామని శ్రీమయూఖ మా కూతురు పేరు మీద ఈ సేవా కార్యక్రమాల్ని చేయదలచామని బీరువా దాత డాక్టర్ తొడుపునూరి చంద్రశేఖర్ వారి మామ నరేష్ తెలిపారు కార్పొరేట్ పాఠశాలల కన్న దీటుగా గుల్లకోట ప్రాథమిక పాఠశాల నిలిచింది ప్రధానోపా ధ్యాయులు చందూరి రాజిరెడ్డి కృషి వల్లే ఇలా క్రమశిక్షణ ఉందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి మాజీ చైర్మన్ శిరీష విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులు సాయంత్రపు స్టడీ అవర్స్ లను వినియోగించుకోవాలి

### - ఎండపల్లి ఎంపిడిఓ జక్కుల శ్రీనివాస్




ఎండపల్లి, ఫిబ్రవరి 11 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొడిశేలపేట గ్రామ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జక్కుల శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో ఆ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో నిర్వహించి స్టడీ అవర్లలో వారనికి సరిపడా స్నాక్స్ లని అందించుటకు గాను కావలసిన సామాగ్రిని గ్రామ కార్యదర్శి ఎండి హఫీజ్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకం జయ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ ఓరగంటి లత లకు అందించడం జరిగినది జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలం లోని 10 వ తరగతి విద్యార్థులు సాయంత్రపు స్టడీ అవర్స్ లను ఉపయోగోంచు కోవాలని మరియు ఉపాధ్యాయ బృందం వంద శాతం ఉత్తీర్ణత కొరకు కృషి చేయాలని ఎంపిడిఓ జక్కుల శ్రీనివాస్ తెలిపారు.

## 108 అంబులెన్స్ లోనే ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

### - మెడికల్ టెక్నీషియన్ అనిల్ పైలెట్ కిషన్ ఆధ్వర్యంలో సుఖ ప్రసవం



ఎండపల్లి, ఫిబ్రవరి 11 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం మొక్కట్ రావుపేట గ్రామానికి చెందిన మద్దెల ప్రత్యూష పురిటి నొప్పులు రావడం తో సోమవారం రాత్రి 11 : 30 నిమిషాల కు 108 కాల్ చేసింది తక్షణమే స్పందించిన 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అనిల్ పైలెట్ కిషన్ లు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు పురిటి నొప్పులు ఎక్కువ కావడం తో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేయగా ఆడపిల్ల జన్మించింది తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఓటరు ముసాయిదా జాబితా విడుదల

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి11:(ప్రజాకలం ప్రతినిధి)ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల



నిర్వహణలో భాగంగా మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ పోలింగ్ కేంద్రాల ఓటర్ల ముసాయిదా జాబితాను (డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్)ను ప్రదర్శించారు. మండలంలోని ఎంపీటీసీ 12 స్థానాలలో మొత్తం 34738, ఓటర్లు ఉన్నారని ఇందులో మహిళలు17548,పురుషులు17189,ఉన్నారని తెలిపారు. ఓటర్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితాలో వెలువరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్ తో పాటు ఎంపీఓ పి.కిరణ్,మండల పరిషత్ పర్యవేక్షకులు జి.శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ రంగు రవి,పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# కబ్జా నుండి ప్రభుత్వ భూములు కాపాడాలి

## హైకోర్టులో యువకుడు పిటిషన్ - విచారణ చేపట్టిన ప్రభుత్వ అధికారులు

రుద్రంగి, పిబ్రవరి 11, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని 428/2, 428/3, 428/4, ఈ మూడు సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులు అధికారులతో కుమ్మక్కై అన్యాక్రాంతం చేయడమే కాకుండా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారని పిట్టల నరేష్ అనే యువకుడు హై కోర్టులో పిటిషన్ వేయగా హైకోర్టు ఆదేశాలమేరకు మంగళవారం జిల్లా అధికారులు రుద్రంగి గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎల్పీవో నరేష్ స్థానిక పంచాయితీ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎలా పర్మిషన్ ఇచ్చారు, భూమి అన్యాక్రాంతం అయిందా లేదా అని సర్వే నంబర్లలకు సంబంధించిన పర్మిషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. అనంతరం అట్టి స్థలంలో నిర్మిస్తున్న భవనాలను హద్దులను పరిశీలించారు. డిఎల్పీవో మాట్లాడుతూ.. హై కోర్ట్ ఆదేశాల మేరకు భూ అన్యాక్రాంతంపై విచారణ చేపట్టామని, సర్వే నంబర్లను స్థల హద్దులను పరిశీలించడం జరిగిందని అలాగే ఇంటి పర్మిషన్ కు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించామని, పూర్తి విచారణ ముగిసే వరకు భవన నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశించారు. పూర్తి విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపిస్తామని, తిరిగి కలెక్టర్ పంపిన నివేదిక ఆదరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పూలే,అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే జ్ఞానమాల

### - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ ఆకునూరి బాలంకుస్



8 ఇంక్లైన్ కాలనీ,ఫిబ్రవరి11:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)పూలే,అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే ప్రతివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకుస్ అన్నారు.ఆదివారం 8 ఇంక్లైన్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆకునూరి బాలంకుస్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారతదేశంలోని దళిత,బహుజన అణగారిన వర్గాలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారంటే అది మహాత్మ జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగ ఫలితమే అన్నారు.పూలే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే ప్రతి వారం జ్ఞానమాల కార్యక్రమాలు చేపడుతున్నామని.అన్ని వర్గాల ప్రజలు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు,బొచ్చు శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీ అధ్యక్షులు కటకం కమలాకర్ పటేల్,దుద్దిల్ల శ్రీధర్ బాబు యువసేన రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి తిరుపతి,ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రామగుండం 3 డివిజన్ సెక్రటరీ ఐరేని ఉదయ్ కుమార్,దేవనపల్లి చక్రపాణి, ఉపాధ్యాయులు అంతడుపుల శ్రీనివాస్ సాంబారి రాజేష్,పేగ శ్రీనివాస్,మోరె సారయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి

జూలపల్లి,ఫిబ్రవరి11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఏకత్వ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి, అట్టడుగు వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ని స్థాపించి దేశవ్యాప్తంగా విస్తరింపజేసిన దీన దయాల్ ఉపాధ్యాయ జీవితం నేటితరం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ 51వ వర్ధంతిని పురస్కరించుకొని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జూలపల్లి బస్టాండ్ లో వారి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కర్రె సంజీవ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ జె.కె.శేఖర్ యాదవ్ లు మాట్లాడుతూ ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు దేశంలో మూడోసారి దిగ్విజయంగా అధికారం చేపట్టిందంటే దీనదయాలజీ ఉపాధ్యాయ వంటి మహనీయుల త్యాగాలు,వారు అందించిన ప్రేరణదాయకమైన, స్ఫూర్తిదాయక సిద్ధాంతాలే కారణమని,నేటితరం కార్యకర్తలు వారి అడుగుజాడల్లో నడిచి పెద్దపల్లి జిల్లాలో అధికారం దిశగా కమలం జెండా ఎగరేయాలని సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం తన,మన,ధన సమర్పనే ధ్యేయంగా జీవిత పర్యంతం జీవించిన దీనదయాల్ జీ వర్ధంతి రోజును సమర్పణ దివస్ గా కేంద్ర పార్టీ ప్రకటించిందని వారి స్ఫూర్తిని నేటితరం కార్యకర్తలు కొనసాగించి క్షేత్రస్థాయిలో బీజేపీని పటిష్ఠ పరచాలని కోరారు.కార్యకర్తలు సమర్పణా భావాన్ని,జాతీయభావాల్ని పెంపొందించుకోవాలని తద్వారా దేశ ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్,సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,కంకణాల జ్యోతిబసు,మెండే రాజయ్య,పెద్దోళ్ల ఐలయ్య,తీగల అశోక్ గౌడ్,కొల్లూరి స్వామి,వొద్నాల శేఖర్,బొజ్జ కనుకయ్య,మేరుగు కనకయ్య,బుసారపు రవీందర్ గౌడ్,పెసరు రాజు,బొజ్జ వెంకటేష్,చిప్ప వెంకన్న,బొజ్జ సంపత్,ఆశడపు వెంకటేష్,బెజ్జంకి రమేష్,కోడూరి రాజేశ్వర్,మోహన్ రెడ్డి,అలుభోజు శ్రీనివాస్,ఉప్పుల మనోహర్,గడ్డం తిరుపతి రెడ్డి,మేండే నర్సయ్య,నాడెం రాజీరెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్పీడీసీఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ ఈ



పెద్దపల్లి,ఫిబ్రవరి 11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఎన్పీడీసీఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ను ఎస్ ఈ మాధవరావు మంగళవారం ఆవిష్కరించారు.అలాగే జిల్లాలోని 14 మండలాల్లో పనిచేస్తున్న మైనార్టీ ఉద్యోగులు ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్ తో పాటు డైరీ ని ఆయన ఆవిష్కరించారు.ఆయా డైరీ క్యాలెండర్లను ఎస్ ఈ కార్యాలయంలో డి ఈ టెక్నికల్ రవీందర్ కు,ఎకౌంట్స్ ఆఫీసర్ లక్ష్మతి ,ఏడి కమర్షియల్ సుగుణయ్య,ఏఈ కమర్షియల్ ఆఫ్రిన్,డి ఈ ఆపరేషన్ పెద్దపల్లి తిరుపతి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మైనార్టీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల అధ్యక్షుడు సయ్యద్ అబ్జాల్,కార్యదర్శి ఎం ఏ రహీం,డివిజన్ అధ్యక్షుడు తహసీన్,డివిజన్ కార్యదర్శి,అహ్మద్ షరీఫ్,మంథని డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, కార్యదర్శి జహంగీర్,సయ్యద్ శంషాద్దీన్,షేక్ అబ్దుల్ మతిన్,మహమ్మద్ మునిర్ అలీ,ఏ ఈ సైఫుద్దీన్,ఏ ఈ ముబార్షిత్,షారుక్,ఎండి వసీమ అలీ, అలిముద్దీన్,పఠాన్,మహమ్మద్ షఫి,సయ్యద్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### - మున్సిపల్ కమిషనర్ మోహన్




మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా కలం)పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పలు వార్డులో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో స్పెషల్ శానిటేషన్ పనులు నిర్వహించడం జరుగుతుందని, వార్డులో ప్రధానమైన మురికి కాలువలు తీయించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు ఇంటి ముందర ఉన్న మురికి కాలువలో ఇంటి నుండి వెలువడే చెత్తను గాని ప్లాస్టిక్ కవర్స్ గాని పారేయరాదన్నారు. కాలువల్లో గాని రోడ్లపై గాని చెత్త వేసినచో జరిమానా విధించబడునని తెలిపారు. మున్సిపల్ ఆటోలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని, దుకాణ యజమానులు ప్లాస్టిక్ కవర్స్ వాడరాదని వాడినచో జరిమానా విధించి లైసెన్స్ రద్దు చేయబడునన్నారు. ప్రత్యామ్నాయంగా జుట్టు బ్యాగులు వాడాలన్నారు. పారిశుధ్య సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నరేష్,నిజాం పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలి


### - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజాకలం)మంచి మార్కులతో పాసై చదువుతున్న పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మెట్ పల్లి పట్టణంలోని ఆరపేట శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి సన్నద్ధం అవుతున్న విద్యార్థులతో కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను సూచించారు. సరైన భోజనం అందిస్తున్నారా...హాస్టల్ లో పరిస్థితి బాగా ఉందా అని అడిగి... ఎటువంటి సమస్య వచ్చిన నాకు తెలుపాలన్నారు. పరీక్షా ఫలితాలకోసం తల్లిదండ్రులు వేచి చూస్తున్నారని, వారు గర్వపడేలా ఫలితం రావాలని ఆకాంక్షించారు.



## కార్మికుల మూడవ మహాసభ సక్సెస్ చేయాలి

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా కలం)భవన నిర్మాణ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ ఫిబ్రవరి 22న జగిత్యాలలో జరిగే సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామిల్ల రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా సహకార దర్శి ఎండి.ఉస్మాన్ ,ఏఐటీయూసీ జగిత్యాల టౌన్ ఇంచార్జ్ వెన్న మహేశ్, ఏఐటీయూసీ నాయకులు,సాంబార్ మహేశ్, మెట్ పల్లి సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు పొట్ట ప్రసాద్, పొట్ట రాజేందర్, సోమిడీ రాజయ్య, సోమిరెడ్డి ప్రదీప్, ప్లంబింగ్ అధ్యక్షుడు సోమరి మహేందర్, భూమయ్య తదితరులు మాట్లాడారు.ఈ సభకు తాపీ మేస్త్రి ప్లంబర్ ఎలక్ట్రిషన్ వడ్రంగి టైల్స్ మార్బల్స్ సెంట్రింగ్ పెయింటర్స్ సీలింగ్ కార్మికులు, వడ్డెర, పిఓపి, కూలి ఇటుక బట్టి కార్మికులు వెల్డింగ్ ట్రాక్టర్ డ్రైవర్స్ ఇసుక కూలీలు డెకరేషన్ సిమెంట్ ఐరన్ డిపో, హమాలీలు కూలీలు అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయగలరని కోరారు.



# పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చిన ఇజ్రాయిల్

గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి అక్టోబరు 7వ తేదీతో ఏడాది పూర్తవుతుంది. హమాస్ దాడిని ఒక సాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మొహరించింది. ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి.1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్టు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది. పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. 'ఉధృతం నుంచి ఉపశమనం' అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయనీ, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరగాలని, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు.ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురించీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్యక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది. ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిసైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్ ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగష్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరిరకాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిసైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే. పాలస్తీనాతో సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లోగా అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది.

## వేసవి కార్యాచరణ ప్రణాళిక

రాయికల్ ఫ్రిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి) వేసవి కాలంలో వినియోగదారులకు అంతరాయం లేకుండా ఉండడానికి 132/33 కేవీ రాయికల్(ఉప్పుమడుగు) సబ్ స్టేషన్ లో ఓవర్లోడ్ అయినటువంటి 33కేవీ రాయికల్ ఫీడెర్ ను 5 కిలోమీటరు మేర నూతన లైన్ వేసి ప్రస్తుతం ఉన్నటువంటి 33కేవీ రాయికల్ ఫీడేర్ ను విభజించి 33కేవీ కట్లకుంట ఫేదర్ ను ఈ రోజు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియ



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. టెక్నికల్ గంగారాం, డి. ఈ. ట్రాన్స్కో సంపత్ కుమార్, డి.ఈ. కన్స్ట్రక్షన్ గోపి కృష్ణ, డి.ఈ. ఆపరేషన్ రాజిరెడ్డి , ఏ. డి. ఈ ఆపరేషన్ సిందూర్ శర్మ , ఏ.డి.ఈ. కన్స్ట్రక్షన్ రాజబ్రహ్మ చారి మరియు ఏ. ఈ. ఆపరేషన్, రాజేశం పాల్గొన్నారు...



# పాపం బాబుకెంత కష్టం

### కిడ్నీల ఎదుగుదల లేక అనారోగ్యం - అప్పులు చేసి రూ.6 లక్షలతో వైద్యం
### అయినా మెరుగుపడని బాబు ఆరోగ్యం - నెలా నెలా రూ.6వేల వరకు మందుల ఖర్చు
### చికిత్స అందించలేక ఆర్థిక ఇబ్బందుల్లో నిరుపేద కుటుంబం
### ఆపన్న హస్తం అందించిన శ్రీసీతారామ సేవా సమితి



పెద్దపల్లి,ఫిబ్రవరి 11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్ స్టాండ్ కాలనీకి చెందిన దోనుగు రవీంద్ర,సృజన నిరుపేద దంపతుల కుమారుడు హర్ష వర్ధన్ అనే తొమ్మిదేళ్ళ బాబు కిడ్నీ ఎదుగుదల సరిగా లేక అనారోగ్య సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నాడు.ఇప్పటికే బాబు వైద్యం కోసం అప్పులు చేసి రూ.6లక్షల వరకు ఖర్చు చేశారు.నెల నెలా మందుల ఖర్చులకు రూ.6వేలు సమకూర్చడానికి చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో మానసిక ఆందోళన చెందుతున్నారు.తల్లి సృజన కొడుకుకు తన కిడ్నీ దానం చేయడానికి నిర్ణయించుకుంది.కానీ కిడ్ని ట్రాన్స్ప్లంటేషన్ ఆపరేషన్ కోసం రూ.లక్షల్లో ఖర్చు కానుండడంతో దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్నారు.బాబు పరిస్థితి తెలిసి ఎన్టీపీసీలోని శ్రీసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ చలించి పోయారు.వెంటనే సోషల్ మీడియా ద్వారా బాబును దాతలు ఆదుకోవాలని కోరారు.దీంతో స్పందన దాతలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మంగళవారం శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో సభ్యురాళ్ళు కంది సుజాత,బిల్లా శ్రీదేవి,కొండు రమ,జనగామ రాజేశ్వరి ద్వారా బాధిత బాబుకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించి ధైర్యం కల్పించారు.బాబును ఆదుకోవడానికి ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ ఉన్నతాధికారులు,మనతావాదులు స్పందించి ముందుకు రావాలని గోలివాడ చంద్రకళ కోరారు.

# జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేయాలి

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో
### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు వినతి

ఎండపల్లి, ధర్మపురి ఫిబ్రవరి 11 : ( ప్రజా కలం ప్రతినిధి ) కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయన్ని ధర్మపురి మండలం నేరెళ్ల లో మంజూరు చేయగా దాన్ని తరలించకుండ నెరెల్లలోనే యధావిధిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కొనసాగించాలని కోరుతూ మంగళవారం రోజున డిల్లీ లోని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారిని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపి వంశీ క్రిష్ణ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాల ను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లోని జగిత్యాల జిల్లా ధర్మపురి లో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనలో భాగంగా నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం అన్ని విధి విధానాలను పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర స్థాయిలో గౌరవనియులైన అధికారులకు అనేక అభ్యర్థనలు సమర్పించి మార్గదర్శకాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురిలోని నేరేళ్ల గ్రామం వద్ద 30 ఎకరాల ప్రభుత్వ భూమిని రోడ్డు కనెక్టి విటీని గుర్తించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వం ధర్మపురికి చెందిన నేరెళ్లతో పాటు (18) జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందని ఎన్ వి ఎస్ నోటిఫికేషన్ తేదీ 10.01.2025 ప్రకారం ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఏ) నేరెళ్ల తో సహా తెలంగా ణలోని 7 జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ను



ఏర్పాటు చేయడానికి ఆమోదించడం జరిగిందని దానికి అనుగుణంగా 2025 విద్యా సంవత్సరం లో పాఠశాల కార్యకలాపాలు ప్రారంభించాల నే లక్ష్యంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ గారు నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పై విషయాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రంలోని ధర్మపురి మండలం నేరెళ్ల లో జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేసేలా సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించ వలసిందిగా కేంద్ర మంత్రి ని కలిసి వారిని కోరడం జరిగిందని దానిపైన వారు కూడా సానుకూలంగా స్పందించి ఇట్టి విషయాన్ని పరిశీలిస్తామని తెలిపడం జరిగిందని ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం స్వచ్ఛభారత్..

### - మిచ్చమ్మ ఫౌండేషన్ లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్..




ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11( ప్రజా కలం ప్రతినిధి)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ఇందులో సుమారు 140 కోట్ల మంది ప్రజలు భాగస్వాములవుతున్నారని జగిత్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ అన్నారు."స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మిచ్చమ్మ ఫౌండేషన్ అవాసంలోని విద్యార్థులకు ఆరోగ్య కిట్లను, డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యం అత్యంత ప్రధానమని,మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడం ఒక్కటే మార్గమన్నారు.

ఆవాస విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణతో పాటు మంచి ఆలోచన విధానంతో ముందుకు వెళ్తూ అనుకున్న లక్ష్యాలను సాధించి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు వస్తువులతో కూడిన ఆరోగ్య కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి కందుకూరి కరుణశ్రీ , సోషల్ వర్కర్ గోనేపల్లి గంగాధర్ మిచ్చమ్మ ఫౌండేషన్ ఇంచార్జీ ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కాలిపోయిన కుటుంబానికి సహాయం



మంగపేట ఫిబ్రవరి 11(ప్రజా కలం ప్రతినిధి)

మండలంలో తిమ్మంపేట గ్రామంలో నేతకాని కాలనీలో గాందేర్ల సమ్మక్క ఇల్లు సోమవారం అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న శ్రీ లక్ష్మి నరసింహ దత్త సేన సేవ ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ నాలుగు వెల రుపాయలు సహాయం చేశారు అలాగే నేతకాని కుల సంఘం నాయకులు మంగళవారం గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా అండగా ఉంటామని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. సమ్మక్క కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని నేతకాని కుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డిగొండ కాంతారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు,యువజన విభాగం మండల అధ్యక్షులు రామటంకి సందీప్,జిల్లా సోషల్ మీడియా విభాగం బసారికరి నాగార్జున,మండల నాయకులు దుర్గం శివప్రసాద్,దుర్గం సతీష్,గోమాసు లక్ష్మీనారాయణ, గాంధార్ల సంతోష్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో పిహెచ్డి సీటు సాధించిన గడ్డం నందిని

మల్లాపూర్ ఫిబ్రవరి 11 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన గడ్డం నందిని అనే విద్యార్థిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పిహెచ్డిలో సీటు సాధించింది. ఓబులాపూర్ గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన గడ్డం చిన్నరాజం, అంజమ్మల కుమార్తె గడ్డం నందిని పీహెచ్డీలో సీటు సాధించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం వీరి కుమారుడు గడ్డం సిద్ధార్థ ఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా ఎస్సీ క్యాడర్లో మొదటి ర్యాంకుతో పీహెచ్డీలో



సీటు సాధించాడు. ఇప్పుడు కుమార్తె కూడా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయంలో పీహెచ్డీ సీట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. నందిని తన పరిశోధనలో భాగంగా ఆధునిక యుగంలో వ్యవసాయ రంగంలో రైతాంగానికి ఉపయోగపడే నూతన పరిశోధనలు చేసి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఓబులాపుర్ కి చెందిన యువ న్యాయవాది ఎర్ర రమేష్ అభినందించారు.క్రమశిక్షణతో వారి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను ఓబులాపుర్ గ్రామ ప్రజలు అభినందించారు.

# వాకర్స్ ఇంటర్ నేషనల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా రాచకట్ల




పెద్దపల్లి,ఫిబ్రవరి 11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) వాకర్స్ ఇంటర్ నేషనల్-303 కేబినెట్ జిల్లా జాయింట్ సెక్రటరీగా పెద్దపల్లికి చెందిన రాచకట్ల నరసింహస్వామిని నియమించినట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.భారతి ప్రకటించారు.హన్మకొండ లోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించి కార్యక్రమంలో రాష్ట్రంలోని 19 జిల్లాలకు జాయింట్ సక్రటరీలను నియమించినట్లు ఆమె వెల్లడించారు.19 మంది నూతన జాయింట్ సెక్రటరీ లచే వాకర్స్ అధ్యక్షురాలు ఎం.భారతి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ చీఫ్ కో ఆర్డినేటర్స్ దేశిని లక్ష్మీనారాయణ,తటక కుమార్ స్వామి,కూరాకుల భారతి,వాకర్ ఇంటర్నేషనల్-303 వరంగల్ గవర్నర్,వాకర్స్ ఇంటర్నేషనల్ -303,19 జిల్లాల పరిధిలోని వాకర్స్ సంఘాల కార్యవర్గ ప్రతినిధులు,వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.జిల్లా జాయింట్ సెక్రటరీగా రాచకట్ల నరసింహస్వామి నియామకం పట్ల పెద్దపల్లి వాకర్స్ కార్యవర్గ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.నరసింహస్వామికి అభినందలు తెలియజేశారు.

# పెరిగిన మద్యం రేట్లు... మూసివేసిన మద్యం దుకాణాలు

రాయికల్, ఫిబ్రవరి 11 ( ప్రజాకలం ప్రతినిధి) : నేటి నుండి పెరిగిన మద్యం రేట్లు అమలు కానుండడంతో రాయికల్ మండలంలో మద్యం దుకాణదారులు అతి తెలివి ప్రదర్శించారు. నిబంధనల ప్రకారం ఎలాంటి కారణం లేకుండా మద్యం దుకాణాలు మూసి వేయకూడదు. అయితే రాయికల్ మండలంలో గురువారం రోజున అందరూ సిండికేట్ అయి ఒకేసారి దుకాణాలను మూసివేయడం చర్చనీయాంశమైంది. ఈనెల 12 నుంచి పెరిగిన మద్యం రేట్లు అమలు కానుండడంతో మంగళవారం మధ్యాహ్నం నుంచే ఉన్న ఫలంగా మద్యం దుకాణాలను మూసివేశారు. బుధవారం నుంచి కొత్త రేట్లకు విక్రయాలు జరుగనున్న నేపథ్యంలో స్టాక్ మిగుల్చుకోవడానికి రాయికల్ మండలం మొత్తం మద్యం విక్రయదారులు సిండికేట్ అయి మధ్యాహ్నం నుంచే దుకాణాలను మూసివేయడం చర్చనీయాంశమైంది. అయితే మద్యం దుకాణాలు మూసివేసిన ఘటనపై సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## విశ్వవిద్యాలయంలో ఆరోగ్య విద్యను ప్రోత్సహించాలి



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా కలం)

తెలంగాణ విశ్వవిద్యాలయం, సూర్య ఆరోగ్య సంస్థ మధ్య సోమవారం అవగాహన ఒప్పంద పత్రాలపై టీయూ వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, సూర్యా హెల్త్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ సంతకాలు చేశారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాలు, సాధారణ వైద్యం, విద్య, తెలంగాణ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్ సపోర్ట్ సెంటర్ ఏర్పాటు చేసి సమగ్ర విద్యార్థి ఆరోగ్య అభివృద్ధికి ఈ సంస్థ మద్దతు ఉంటుందన్నారు.

# ఎంపిటిసి జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

మంగపేట ఫిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి) ములుగు జిల్లా ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి మంగళవారం నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.

దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకా లకు అనుగుణంగా పూర్తి పారదర్శకం గా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబా టులో ఉండేలా చూసుకోవాలన్నారు నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో





పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్ట్లను పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు గర్వపడేలా ఫలితాలు సాధించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్..



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థులు రానున్న పరీక్షల్లో తల్లిదండ్రులు గర్వపడేలా మంచి ఫలితాలను సాధించాలని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్ ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతు పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. భయం వీడి తేలికగా పరీక్షలు రాయాలని కోరారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సరైన భోజనం అందిస్తున్నారా. హాస్టల్లో పరిస్థితి బాగా ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఎలాంటి సమస్య వచ్చినా నాకు తెలపాలని విద్యార్థులకు సూచించారు, ఆయనతోపాటు మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి,ఆరేళ్ల రాజు గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యువత క్రీడలో రాణించాలి

### టోర్నమెంట్ స్పాన్సర్ బేకరి మధు

- ఓదెల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ బేకరి మధు ఆధ్వర్యంలో నిర్వహణ
- ఫైనల్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు,క్యాష్ ప్రైజ్ అందజేత



ఓదెల,ఫిబ్రవరి11:(ప్రజాకలం ప్రతినిధి)ఓదెల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం గ్రామనికి చెందిన టోర్నమెంట్ స్పాన్సర్ బేకరీ మధు ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథులుగా డాక్టర్ భీష్మచారి,గోపతి మల్లయ్య,మడికొండ మహేందర్,భూసారపు మొండి,సిరిగిరి రాయి రాజారాం,మోటం మారయ్య,చీకటి తోట హనుమాన్ యూత్ టీం సభ్యులతోపాటు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వాహకులు మధు మాట్లాడుతూ..యువత క్రీడలో రాణించాలని,గ్రామ స్థాయి నుండి రాష్ట్ర,జాతీయ స్థాయి వారు ఎంచుకున్న క్రీడల్లో రాణించి,ఊరికి మంచి పేరును తీసుకుని రావాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ఓదెల మండలం లోని లంబాడీ తండా టీం,వీణవంక టీం తలపడగా లంబాడీ తండా విజేతగా కాగా,వీణవంక టీం రన్నర్ గా నిలిచాయి. గెలిచినా టీం లకు బహుమతి,క్యాష్ ప్రైడ్ గా ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని పార్లమెంట్ నిర్వాహకులు బేకరి మధు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

### సింగరేణి భవన్ లో నిర్వహించిన సీనియర్ అధికారులు

గోదావరిఖని, ఫిబ్రవరి 11 : (ప్రజా కలం ప్రతినిధి)

ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణభాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు.



మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవ న్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణభాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి?అన్న అంశంపై పూలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం. అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నిలిచిన పారిశుధ్య పనులు..

# ఇబ్బందుల్లో ప్రజలు

రాయికల్, ఫిబ్రవరి 11 (ప్రజాకలం ప్రతినిధి) : రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని వార్డులో సుమారు గత 20 రోజులుగా పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి కాలువ ఎక్కడికక్కడ మురుగు నీటితో నిండిపోవడంతో తీవ్ర దుర్గధం వెదజల్లి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. గ్రామంలోని 9వ వార్డులోని గంగపుత్ర కాలనీ లోని ఓ వీధిలో సుమారు గత 20 రోజు లుగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపో యింది. అక్కడ నివసించే ప్రజలతో పాటు ఆ రోడ్డు గుండా వెళ్లే జనాలు తీవ్ర దుర్గంధం కారణంగా అవస్థలు పడుతున్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఫలితంగా మురుగు కాలువలో నీరు నిలిచిపోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుధ్య పనులను చేపట్టాలని వార్డు మాజీ మెంబర్ ఆర్మూరి రాజుతో పాటు కాలనీ ప్రజలు కోరుతున్నారు.



## గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### - పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ్ కమిషనర్ జే. అరుణశ్రీ

గోదావరిఖని, ఫిబ్రవరి 11: (ప్రజా కలం ప్రతినిధి)

ఒప్పందంలో పేర్కొన్న గడువులోపు పురోగతిలో ఉన్న అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం ఇంజనీరింగ్ అధికారులు , కాంట్రాక్టర్ లతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బిల్లులు రికార్డ్ చేయడంలో ఉద్దేశ్య పూర్వకంగా జాప్యం చేసి కాంట్రాక్టర్లను అధికారులు, సిబ్బంది ఇబ్బంది పెట్టినట్లయితే ప్రత్యేకాధికారి గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కు లేదా తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని అన్నారు. పూర్తయిన పనికి సంబందించి రికార్డులు సాధ్యమైనంత త్వరగా నమోదు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా, నిర్ణీతగడువులోగా పూర్తి చేయకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు సదరు కాంట్రాక్టర్ల పేర్లను బ్లాక్ లిస్ట్ లో చేర్చడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత కొత్త పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్ తదితర ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

### - కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఎ.ఐ.టి.యు.సి. నాయకులు.



గోదావరిఖని, ఫిబ్రవరి 11: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యల ను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎ.ఐ.టి.యు.సి.) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం మంగళవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో యేసు రత్నం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్లో పారిశుద్ధ్య విభాగములో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కమీషనర్ ను డిమాండ్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలో జి.ఓ. 60 ప్రకారము బిల్ కలెక్టర్ కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 19,500/- మరియు రూ. 22,750/-లు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన ప్రకారము జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారికి కనీస వేతనం రూ. 26,000/-లు గా చెల్లించుటకు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియపర్చాలని, అలాగే కార్మికులకు పి.ఎఫ్. జమ చేయడం లేదని, కనుక వెంటనే అమలు చేయాలని, డ్రైవర్లకు, బిల్ కలెక్టర్లకు, పంప్ ఆపరేటర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు జి.ఓ. 60 ప్రకారము టెక్నికల్ వేతనాలు చెల్లించాలని, వారికి సబ్బులు, నూనెలు, బట్టలు, టవల్స్, గ్లౌజులు, రెయిన్ కోట్ లు తదితర సామాగ్రిని ఇవ్వాలని, అలాగే పారిశుధ్య కార్మికులందరికి జి.ఓ. ప్రకారము రావలసిన సంవత్సరానికి 15 రోజుల లీవులు అమలు చేయాలని, ఎన్నికల సమయంలో పని చేసిన కార్మికులందరికి ఎన్నికల డబ్బులను ఇప్పించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తోందని ఆయన అన్నారు. అదేవిధంగా ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల, ఉద్యోగుల కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు లింగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు-భార్యపై హత్యాయత్నం..

### - భర్త ఉదయ్ కుమార్ అరెస్ట్





గోదావరిఖని, ఫిబ్రవరి 11: (ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక గంగానగర్ లో నివాసముంటున్న మడిపల్లి ఉదయ్ సింగరేణి ఉద్యోగి.. 2022 సంవత్సరంలో అనూష అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ 8 నెలల పాటు అన్యోన్యంగా జీవనం కొనసాగించారు. అనంతరం మనస్పర్థలు వచ్చాయి. అనూష వాళ్ల పుట్టినిళ్లు జీఎం కాలనీకి పోయింది. వీరికి 18 నెలల బాబు ఉన్నాడు.. భర్త వేధింపులు భరించలేక అనూష గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు 498 కేసు పెట్టడంతో ఉదయ్ కుమార్ కు ఫోటో పంపారు. భార్యాభర్తల మధ్య కేసు నడుస్తున్న క్రమంలో తేదీ 09-02-2025 రోజున సాయంత్రం ఉదయ్ ద్విచక్రవాహనం తీసుకొని జీఎం కాలనీలోని భార్య అనూష తల్లిగారిళ్లు జీఎం కాలనీకి వచ్చాడు. భార్యపైన..18 నెలల కొడుకుపైన ద్విచక్రవాహనంతో గుద్ది హత్యాయత్నం చేశాడు. చుట్టుపక్కల వాళ్లు అడ్డుకోవడంతో ఉదయ్ కుమార్ పారిపోయాడు. అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉదయ్ పై హత్యాయత్నం కేసు నమోదు చేశామని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. విచారణ అనంతరం మంగళవారం 11:30 గంటలకు అరెస్టు చేశామని ఆయన పేర్కొన్నారు. ఉదయ్ కుమార్ నుంచి కారు, బైకును సీజ్ చేశామని తెలిపారు.

## నిజామాబాద్ కలెక్టరేట్ సేఫర్ ఇంటర్నెట్ డే




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా కలం)

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ కలెక్టరేట్ సేఫర్ ఇంటర్నెట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ మాట్లాడుతూ ఇంటర్నెట్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, దానిని సరిగా వాడకపోతే ఎటువంటి దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో వివరించారు. మనం చేసే చిన్న తప్పులతో సైబర్ నేరాల బాధితులమవుతున్నామన్నారు. జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి మధు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా కలం)

నిజామాబాద్ నగరంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఇద్దరికీ జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ఐదో టౌన్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ఇటీవల డ్రంకన్ డ్రైవ్లో గంగప్రసాద్, సంజయ్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా ఇరువురికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

## సంతాప సభను జయప్రదం చేయండి: సీపీఐ



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 (ప్రజా కలం)

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ యాదగిరి సంతాప సభ పోస్టర్లను నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ కోటగల్లిలో నాయకులు ఆవిష్కరించారు. నగర కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు దీర్ఘకాలంగా పార్టీ జిల్లా కార్యదర్శిగా పని చేసిన యాదగిరి సంతాప సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామన్నారు.

## ఎమ్మెల్యే ఇంటికి గవర్నర్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం నిజామాబాదు అర్బన్ నియోజకవర్గానికి వచ్చిన త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేన రెడ్డికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆయన స్వగృహంలో తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా ప్రముఖులతో కలిసి గవర్నర్కు బొకే, శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

### - కంచె ఏర్పాటు చేయాలంటూ విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి

అనంతగిరి మండలం ఫిబ్రవరి 11(ప్రజాకలం)

మండల పరిధిలోని కొత్త గోల్ తండ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కంచె లేక పోవడంతో ప్రమాదకరంగా మారింది విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు అంగన్వాడి అదేవిధంగా పాఠశాలలో చదువుకునే చిన్న పిల్లలు తెలిసి తెలియని వయసులో ఆటలాడుతూ అటువైపుగా వెళితే ప్రాణాపాయం పొంచి ఉంటుందని భయందోళనకు గురవుతున్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా అని ప్రజలు అంటున్నారు ఏ నిమిషంలో అయినా ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నపటికీ విద్యుత్ శాఖ అధికారుల పట్టి పట్టనట్టు ఉండడం పై ప్రజలు మండిపడుతున్నారు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ట్రాన్సపార్మర్ కు కంచె ఏర్పాటు చెయ్యాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



## తల్లాడ వాలీబాల్ క్లబ్.. నూతన అధ్యక్షుడిగా ధరావత్ కృష్ణ..

### - శాలువాతో ఘనంగా సన్మానించిన క్లబ్ మెంబర్స్..

తల్లాడ ఫిబ్రవరి 11, (ప్రజా కలం న్యూస్):

తల్లాడ మండల కేంద్రంలో వాలీబాల్ క్లబ్ నూతన అధ్యక్షుని ఎన్నిక మంగళవారం స్థానిక గుంటుపల్లి శ్యాం ప్రసాద్ మామిడి తోటలో ఘనంగా జరిగింది.. ఈ ఎన్నిక ప్రక్రియ రాష్ట్ర వాలీబాల్ ప్లేయర్ నరాల గోపాల్ రెడ్డి మరియు తల్లాడ మండల వాలీబాల్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జివిఆర్ నేతృత్వంలో జరిగింది. ఈ నేపథ్యంలో క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ వాలీబాల్ ప్లేయర్, అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి ధరావత్ కృష్ణను ఏకీగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నికను రాష్ట్రస్థాయి వాలీబాల్ ప్లేయర్ గోపాల్ రెడ్డి,ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జివిఆర్ ఆమోదించారు.. అనంతరం పెద్దలు గోపాల్ రెడ్డి,జివిఆర్ మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక ఉల్లాసానికి,దేహ దారుఢ్యతను సమతుల్యం చేస్తాయని. కాబట్టి ప్రతి ఒక్కరు ప్లే గ్రౌండ్ లో సామరస్యతతో,సమతా భావంతో మెలగాలని ఒకరికొకరు స్నేహ సంబంధాలను మరింత పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.. అనంతరం నూతనంగా అధ్యక్షుడుగా ఎంపికైన ధరావత్ కృష్ణను,వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ ను, క్లబ్ గవర్నర్ జివిఆర్,గోపాల్ రెడ్డి మరియు క్లబ్ మిత్ర బృందం శాలువాతో ఘనంగా సన్మానించి




సత్కరించారు.. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి మాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని గురుతర బాధ్యతగా తీసుకొని,ఈ అవకాశాన్ని ఎక్కడా కూడా క్లబ్ ఉనికిని,శ్రేయస్సును అగౌరవపరచకుండా తల్లాడ వాలీబాల్ క్లబ్ నైతికతను మరింత కాపాడుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, పెద్దలు ఈలప్రోలు చిన్న కోటయ్య,కానిస్టేబుల్స్ రవి,బాలాజీ,గుడిపల్లి రాంబాబు,ప్లేయర్స్ రోబో, సంపత్,వినోద్, రామారావు,అరుణ్,కృష్ణ, నాగ,మనోజ్, సత్యనారాయణ,చక్రి, అరుణ్,పుల్లారావు, యాసీన్ భాష,( దాదా) షేక్ మదార. షేక్ పై జూన్.ఇజర్లపూడి చింటూ శ్రీకాంత్ రెడ్డి. భార్గవ్. శీను. రాంబాబు. ఉపేందర్. శేఖర్.రాజు.తదితరులు పాల్గొన్నారు...

## పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 11( ప్రజా కలం న్యూస్)

జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో 577 గ్రామ పంచాయతీలు, 5266 వార్డుల పరిధిలో మొత్తం 5284 పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్



కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, ఓ.పి.ఓ. లతో పోలింగ్ బృందాలను 20 శాతం బఫర్ తో కలిపి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 6349 మంది పోలింగ్ అధికారులు, 7898 ఓ.పి.ఓ. లను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. నాగ పద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక లాభం వచ్చేలా వ్యవసాయ సాగు చేయాలి

### - పెండింగ్ సన్న రకం బోనస్ పై నివేదిక సిద్ధం చేయాలి

### - ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో రైతులను కలిసి మాట్లాడిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/ముదిగొండ, ఫిబ్రవరి 11( ప్రజా కలం న్యూస్ )

ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, అధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను



బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పాలల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఓ., ఏ.ఈ.ఓ. లు, రెవిన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూరాకులమల్లేష్ నీ పరామర్శించిన భూక్యా సురేష్ నాయక్

పాలేరు ఫిబ్రవరి 11(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని మంగళవారం శ్రీనివాస్ నగర్ కి చెందిన కురాకుల.మల్లేష్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై ఖమ్మం మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వెంటనే మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.వారికివారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు కల్లెం.శేష్ రెడ్డి,కొక్కు రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ యువనేత తాజా మాజీ వార్డ్ మెంబర్ చించేటి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తన ప్రియమిత్రుడు రమేష్ యాదవ్ గారి పుట్టినరోజు వేడుకలు

(నందిగామ, ఫిబ్రవరి 11 ప్రజాకలం ప్రతినిధి )

నందిగామ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ యువ నాయకుడు గొల్ల రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకుల మంగళవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా రమేష్ యాదవ్ బాల్యమిత్రులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. రమేష్ యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.





కార్యక్రమంలో మిత్రులు వెంకటేష్ గౌడ్, రవికుమార్ గౌడ్, సురేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి చంద్రశేఖర్, కృష్ణ, రాజేందర్ రెడ్డి,బుర్ర రమేష్ గౌడ్, గంగిశెట్టి మురళి, భరత్ యాదవ్, సంజీవ, గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యాదగిరి, కున్చెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో ఖమ్మం, మరో మూడు జిల్లాల్లో సికిల్ సెల్

## అనీమియా నివారణ చర్యలు చేపట్టండి

### - 377 నిబంధన కింద లోక్ సభలో మాట్లాడిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం ఫిబ్రవరి 11(ప్రజా కలం న్యూస్)



ఖమ్మం సికిల్ సెల్ వ్యాధి (ఎస్ సీడీ) ప్రభావం తెలంగాణలో ఖమ్మం జిల్లాతో పాటు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, వరంగల్ జిల్లాల్లోని ఆదివాసుల్లో తీవ్రంగా ఉందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి లోక్ సభలో తెలిపారు. 377 నిబంధన కింద మంగళవారం లోక్ సభలో మాట్లాడారు. ఈ వ్యాధి నివారణకు స్క్రీనింగ్, ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్స వ్యూహాలు అవసరమని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాధి బారినపడే వారి సంఖ్య, మరణాలను తగ్గించేందుకు.. కేంద్రం సత్వర చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



పాలేరు ఫిబ్రవరి 11(ప్రజా కలం న్యూస్)పాలేరు నియోజకవర్గం కూసుమంచి గ్రామ లోని మంగళవారం పురోహితులు దేవులపల్లి శివరామయ్య శర్మ, దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతం సదానందం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



హనుమకొండ ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవల మరణించగా నేడు GWMC 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామంలో వెంకటలక్ష్మి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరకు స్పెషల్ బస్సులు

హనుమకొండ ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. భక్తులందరూ సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని వారి మొక్కులను సమర్పించుకుంటారు. మహా మేడారం జరిగిన తర్వాత సంవత్సరం ఆదివాసీలు వనదేవతల పండగ నిర్వహించుకుంటారు. ఈ పండగే మినీ మేడారంగా ప్రసిద్ధి చెందింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 12, 13,14 వ తేదీలలో శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర జరుగుతున్న సందర్భంగా వరంగల్ రీజన్ భక్తుల సౌకర్యార్థం హన్మకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుంది. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకి అనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడును. ఈ మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకై హనుమకొండ బస్టాండ్ లో మరియు మేడారం బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవల కొరకై అందుబాటులో ఉండడం జరుగుతుంది అన్ని ఎక్స్ప్రెస్ మరియు పల్లెవెలుగు బస్సులలో మహిళలకు మరియు ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకము వర్తిస్తుంది,ఉచిత ప్రయాణానికి అనుమతించబడును. కావున మేడారం జాతరకు వెళ్ళు భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరు. మినీమేడారం జాతరకి నడపబడే బస్సుల చార్జీల వివరాలు..

1. ఎక్స్ప్రెస్ రూ. 200 ( పెద్దలకు) రూ. 110 ( పిల్లలకు)
2. ఈ ఎక్స్ప్రెస్ రూ. 210 ( పెద్దలకు) రూ. 120 ( పిల్లలకు)

## నా గెలుపులో మీరున్నారు మీ గెలుపులో నేనుంటా

▪ మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి


మహేశ్వరం, ఫిబ్రవరి 11, (ప్రజా కలం)



మహేశ్వరం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు అందరు కూడా సిద్ధంగా ఉండాలని నా గెలుపులో మీరున్నారు మీ గెలుపులో కూడా నేను కచ్చితంగా ఉంటానని నాయకులకి కార్యకర్తలకి దశ దిశను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితా ఇంద్రారెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం అధ్యక్షుడు పోల్కం బాలయ్య ను సన్మానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 11,(ప్రజా కలం)



మహేశ్వరం మండలం కురుమ సంఘం అధ్యక్షుడుగా నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోల్కం బాలయ్య కురుమ సబితా ఇంద్రారెడ్డి ఆద్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంటల రాయప్ప కురుమ ఉపాధ్యక్షులు గుత్తి పాండు కురుమ. కోశాధికారి గుత్తి సురేష్ కురుమ, విప్పల ముత్యం కురుమ పోల్కం కిష్టయ్య, కురుమ ఆశన్న మల్లయ్య కురుమ మిద్దింటి యాదగిరి కురుమ, పోల్కం రవి కురుమ, పోతర్ల అంబయ్య యాదవ్. మచ్చే పాండు యాదవ్, కర్రోల చంద్రయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి బడంగ్పేట్ కన్నా మీర్పేట్ మున్సిపల్ లో టాక్స్ ఎక్కువ

కాలనీవాసుల ఆందోళన

మీర్పేట్ కార్పొరేషన్ కాలనీవాసులతో సమావేశమైన

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 11, (ప్రజా కలం)





మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీ వాసులతో సమావేశమైన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. కాలనీ వాసులు మాట్లాడుతూ అటు జిహెచ్ఎంసి, ఇటు బడంగ్పేట్ కన్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో టాక్సు అధికంగా ఉన్నాయని మీరు మంత్రిగా ఉన్నన్ని రోజులు ఎలాంటి టాక్స్ లు పెంచలేదు ఇప్పుడు ప్రభుత్వం మారగానే ఈ ఆర్థిక సంవత్సరంలో టాక్సు పెంచి మరి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిడిఎంఏ అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనే-యులు, జర్నల్ సెక్రటరీ ఒంటేరు నరసింహారెడ్డి, వివిధ కాలనీలా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్, అరకల భూపాల్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల అంజయ్య, రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

▪ గీత కార్మికుల సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ గౌడ్

కందుకూరు, ఫిబ్రవరి 11,(ప్రజా కలం)



గీత కార్మికుల సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ గౌడ్

గీత కార్మిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని గీత కార్మికుల సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కందుకూరు మండలం కొత్తూరు గ్రామ గీత కార్మికుల సహకార సంఘం లిమిటెడ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు మంగళవారం రాష్ట్ర సహకార సంఘం ఎలక్షన్ అథారిటీ అధికారి ఎండి రహీముద్దీన్ అధ్యక్షతన నామినేషన్స్ స్వీకరించారు అనంతరం ఎన్నిక ద్వారా నూతన కమిటీని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు పల్లె కృష్ణ గౌడ్, డైరెక్టర్లుగా కర్నాటి పెద్ద నరసింహ గౌడ్, ఫకీర్ శమంతలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ



కందుకూరు గీత కార్మికుల సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

గీత కార్మిక సంఘాల అభివృద్ధి కోసం కేంద్ర కృషి చేస్తానని అందరికి సహాయంతో అభివృద్ధి కోసం పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు పల్లె యాదయ్య గౌడ్, తోకల వెంకటయ్య గౌడ్, కర్నాటి సామయ్య, యాదయ్య, తోకల దశరథ, ఆనేగౌని యాదగిరి గౌడ్, తండ అశోక్, కర్నాటి జంగయ్య, తోకల నరసింహ, కర్నాటి బలరాం, శంకరయ్య, చిన్న నర్సింహ, కాటం కృష్ణయ్య , కె. రవీందర్ ,పల్లె జనార్దన్, ముత్యాలు, ప్రభాకర్ గౌడ్, వీరేష్, రాజు గౌడ్, ఈశ్వర్,టి. శ్రీనివాస్, ధనుంజయ, చంద్రశేఖర్, కె.శ్రావణ్ కుమార్,శేఖర్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నడుపుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సీజ్






## రాజేంద్రనగర్ లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల పై రవాణా శాఖ అధికారుల కొరడా

## ఆరంఘర్, శంషాబాద్ లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలు

## టాక్స్ కట్టకుండా చెలామణీ అవుతున్న ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11, (ప్రజా కలం)

రాజేంద్ర నియోజకవర్గం లో ప్రైవేట్ ట్రావెల్స్ టాక్స్ కట్టకుండా ఏదేచ్ఛగా తిరుగుతున్న వాహనాలను మంగళవారం నాడు ఆర్టిఏ అధికారులు ఆరాంఘర్ చౌరస్తా వద్ద అధికారులు తనకి చేపట్టి అనుమతులు లేని టాక్స్ కట్టని వాహనాలపై పోలీసులు కొరడా చూపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర టాక్స్ కట్టకుండా చెలామణీ అవుతున్న ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా పై పోలీసులు ఫోకస్ చేశారు.

**10 ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసిన రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు**

తెలంగాణ బార్డర్ లో అధికారుల కళ్లు గప్పి హైదరాబాదులో ఏదేచ్ఛగా తిరుగుతున్నాయని సమాచారంతో నగరానికి వచ్చిన పలు ట్రావెల్స్ బస్సులను తరికి చేపట్టారు.

తెలంగాణ రాష్ట్రానికి ట్యాక్స్ రూపంలో గండి కొడుతున్న యజమానుల తాట తీసిన అధికారులు.

10 బస్సులు సీజ్ చేసి సీజింగ్ యార్డ్ కు తరలించారు.

నవంబర్ ట్రావెల్స్, సుగుణ ట్రావెల్స్, ఎస్ఆర్టీ ట్రావెల్స్, వినాయక ట్రావెల్స్, సాయి దుర్గా ట్రావెల్స్, ఈస్ట్ వెస్ట్ ట్రావెల్స్, అనంత ట్రావెల్స్ కు చెందిన బస్సులను ఆర్టిఏ పోలీసులు సీజ్ చేశారు.

అనుమాతులు లేకుండా టాక్సీ చెల్లించకుండా అక్రమంగా హైదరాబాదులో ప్రైవేట్ ట్రావెల్స్ నడుపుతున్న వాటిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్టిఏ అధికారుల పోలీసులు తెలిపారు.

# వృద్ధులకు 4 వేలు ఇవ్వకుండా వృద్ధులకు ఉసురు తీసుకుంటున్న ప్రభుత్వం





▪ కాంగ్రెస్ ప్రభుత్వం అప్లికేషన్లకు ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధిపై లేదు

▪ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 11,(ప్రజా కలం)

కందుకూరు మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామ పంచాయతీనీ సందర్శించిన సబితా ఇంద్రారెడ్డి కి ఉట్లపల్లి గ్రామం నుండి వృద్ధాప్య పింఛన్ కోసం ముచ్చర్ల గ్రామం వచ్చిన వృద్ధులతో కాసేపు ముచ్చటించగా, వృద్ధులు మాట్లాడుతూ కాంగ్రెసోడు 4 వేల పెన్షన్ ఇస్తామని ఇస్తాలెడని మమ్మల్ని వాడు మోసం చేసిండని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోస్తూ పెన్షన్ల కొరకు ముచ్చర్ల గ్రామం రావడానికి ఇబ్బందిగా ఉందని చెప్పగా,సంబంధిత అధికారులు ఉట్లపల్లి గ్రామం వెల్లి వృద్ధాప్య పింఛన్ ఇవ్వవలసిందిగా ఆదేశించిన సబితా ఇంద్రారెడ్డి అలాగే ప్రజాపాలనలో ఎన్ని అప్లికేషన్లు వచ్చినవి ఎంతమందికి లబ్ధిచేకుంది అని అడిగి తెలుసుకోగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్లికేషన్లకు ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధికి ఇవ్వడం లేదని సబితా ఇంద్రారెడ్డి గారు ఎద్దేవాచేశారు..

# విద్యుత్తు కోతలు.. తీరని వెతలు

కాగజ్‌నగర్ :సిర్పూరు– కాగజ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. సరిపడా నీటి వనరులు ఉన్నా.. అప్రకటిత కోతలతో అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే పంట చేతికివచ్చే దశలో చి'వరి'కి నీరందుతుందో లేదోనని కొందరు పొలా లను బీడుగా వదిలేస్తున్నారు. మరికొందరు దుక్కి దున్ని నాట్లు వేయకుండా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. డిమాండ్‌కు అనుగుణంగా పై నుంచి సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీనికితోడు సాంకేతిక సమస్యలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. మరోవైపు ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండటంతో విద్యుత్తు వినియోగం గరిష్ఠానికి చేరుతోంది. వీటి ప్రభావం పంటలపై పడుతోంది. త్రీఫేజ్ తిప్పలు..: జిల్లాలో దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి తదితర మండలాల పరిధిలో వరి ఎక్కువగా సాగవుతోంది. యాసంగిలో 52 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. ఏడు వేలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గంటల తరబడి మోటార్ల వద్దే నిరీక్షిస్తున్నారు. 10 ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు సాగు చేస్తున్నా. కరెంట్ కోతలతో ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి నాలుగైదు గంటలు మాత్రమే త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళ కళ్లలో వొత్తులు



వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి మడులకు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. విద్యుత్తు అధికారులు మాత్రం రెండు విడతలుగా 16 నుంచి 18 గంటల వరకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యు త్తును అందిస్తున్నట్లు చెబుతుండగా, కేవలం అయిదు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వరి, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, మినుములు, కూరగాయలు సాగు చేస్తు న్నారు. వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఒక్కసారి ఎండితే మళ్లీ పుంజుకోవడం కష్టం. నిరంతరాయంగా మోటారు నడిస్తేనే అన్ని మడులకు నీరందుతుంది. కరెంటు సైతం ఎప్పుడో వస్తుందో తెలియక నిత్యం ఆరా తీయాల్సి వస్తోందని రైతులు అంటున్నారు.

# ముమ్మరంగా సాగు

అక్కన్నపేట : వానాకాలం ప్రారంభమవుతుండడంతో రైతులు పునాస సాగుకు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్నుతున్నారు. కొందరు రైతులు కృత్తిక కార్తె విత్తనాలు వేశారు. ఈ సమయంలో విత్తనాలు వేస్తే వచ్చే వానాకాలంలో పంట ముందే చేతికొస్తుంది. అలాగే రెండో పంట సాగు చేసుకోవచ్చని కూడా కొందరు ముందే విత్తనాలు వేసేందుకు ఆసక్తి చూపుతారు. అలాగే మే 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు వేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు రాకుండా పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతుల నమ్మకం. జిల్లాలో వరి పంటతో సాగు పత్తి, మొక్కజొన్న, కంది పంటలను వేస్తారు. జిల్లాలో సుమారు మూడు లక్షలకు పైగా ఎకరాల్లో పత్తిసాగయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న సాగు పంటల కోసం రైతులు భూమిని చదును చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో ముందస్తుగా వర్షాలు కురవడంతో అన్ని గ్రామాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పత్తి కట్టే తీసి కాల్చడం, భూమిలో కోడెరువు చల్లుకోవడం, ట్రాక్టర్లతో భూమిని చదును చేసుకునే పనులు జోరందుకున్నాయి. భూమి దున్నడానికి అనువైన సమయం కావడం వల్ల రైతులు ట్రాక్టర్లతో, ఎడ్లతో గొర్రు దున్నే పనులు చేపడుతున్నారు. ఉదయం, సాయంత్రం రైతులు పొలం పనుల్లో నిమగ్నమై వ్యవసాయ పనులు చేస్తున్నారు.



ప్రస్తుతం కురుస్తున్న వర్షా లకు రైతులు ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమ య్యారు. హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్, బెజ్జంకి మండలాల్లో ఎక్కువగా రైతులు ఆరుతడి పంటల సాగుపై ఆసక్తి చూపుతారు. మొక్కజొన్న, కంది, పచ్చజొన్న, నువ్వులు, బబ్బెర, పెసరుతో పాటు ఇతర ఆరుతడి పంటలు సాగు చేస్తారు. వానాకాలం ప్రారంభం ముందే విత్తనాలు వేస్తే వారం, పది రోజులకు ఒకసారి వర్షం పడిన పంట చేతికి వస్తుంది. అక్కన్నపేట మండలంలో 80 వరకు గిరిజన తండాలు ఉ ండడం వారు ఎక్కువగా జొన్న రొట్టెలు తినేందుకు ఇష్టపడుతుండడంతో పచ్చజొన్నలు ఈ తండాల్లో అధికంగా పండిస్తారు.

# వేతనం పెంచరు.. క్రమబద్ధీకరించరు

సిరిసిల్ల :విద్యాశాఖలో గత పదమూడేళ్లుగా పని చేస్తున్న సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో అధికారులు, ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించారు. అయినా స్పందన లేకపోవడంతో 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజుల పాటు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేశారు. దీక్షలు విమరించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధుల్లో చేరారు. తరవాత ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా వీరి పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లను స్కూల్ అసిస్టెంట్‌లకు సమానమైన విద్యార్హతలతో నియమించారు. డిగ్రీ, బీఈడీ, టెట్, పీజీ పూర్తి చేసిన వారు సీఆర్‌పీలుగా పని చేస్తున్నారు. వీరికి నెలకు వేతనం రూ. 19,350 మాత్రమే చెల్లిస్తున్నారు. అదేవిధంగా కేజీబీవీ, యూఆర్‌ఎస్‌ల్లో టీచింగ్, నాన్ టీచింగ్, కంప్యూటరు ఆపరేటర్లు, ఎంఐఎస్ సమన్వయకర్తలు, ఐఈఆర్‌పీలు, పీటీఐ, ఎమ్మార్పీ మెసేంజర్స్‌లు తదితరులు కూడా పని చేస్తున్నారు. వీరంతా వేతనాలు పెంచడంతో పాటు క్రమబద్ధీకరించాలని ఎంతోకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యారంగంలో నిర్వహించే పనులతో పాటు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలకు కూడా వీరిని వినియోగించుకుంటున్నారు. మహిళా ఉద్యోగులకు ఆరు నెలల



ప్రసూతి సెలవులు మంజూరు చేసి, క్లస్టర్ల సంఖ్యను పెంచడంతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా సీఆర్‌పీలు మండల విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్నారు. వీరిని కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు కేటాయించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక్కో సీఆర్‌పీ వారి క్లస్టర్ పరిధిలో 15 పాఠశాలలను సందర్శిస్తుండగా, ఇతర జిల్లాల్లో పాఠశాలల సంఖ్యకు అనుగుణంగా సందర్శిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు చేసుకొని అధికారులకు నివేదికలు అందజేస్తారు. రోజూ ఒక పాఠశాలను సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుతో పాటు మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలిస్తారు.

# చెరువును కమ్మేసిన గుర్రపు డెక్క

సంగారెడ్డి : మత్స్యకారులు, రజకులకు ఆ చెరువే జీవనాధారం. అలాంటి చెరువు పూర్తిగా గుర్రపుడెక్కలతో నిండిపోయింది. దీంతో మత్స్యకారులు, రజకులకు ఉపాధి కరువై కుటుంబపోషణ భారమైపోయి పూటగడవని దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని వినాయక్‌సాగర్ చెరువులో మత్స్యకారులు చేపలను పడుతూ జీవనం సాగిస్తుండగా.. రజకులు దుస్తులు ఉ తుకుతూ (శుభ్రం చేస్తూ) ఉపాధి పొందుతున్నారు. అదేవిధంగా వేసవి విడిదిలో పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు చెరువులో చిన్నారులతో కలిసి తల్లిదండ్రులు షికారు చేసేలా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బోటును ఏర్పాటు చేశారు. బోటు నిర్వహణ చూసుకునే వారికి కూడా ఉపాధి కల్పించారు. కొంతకాలంగా చెరువులో గుర్రపుడెక్కలు పేరుకుపోవడంతో పలువురి ఉపాధికి గండిపడిందని చెప్ప వచ్చు. గతంలో గుర్రపు డెక్కలను తొలగించాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి విన్నవించగా హైదరాబాద్ నుంచి మిషనరీని తెప్పించి తొలగించారు. కానీ కొంతకాలానికే తిరిగి గుర్రపు డెక్కలు మొలిచి చెరువు మొత్తం వ్యాపించాయి. దీంతో చెరువుపైనే ఆధారపడి జీవించే మత్స్యకారులు, రజకులు చేసేది లేక బట్టలు ఉతికేందుకు స్వయంగా చేతులతోనే గుర్రపు డెక్కలను తొలగిస్తున్నారు. బట్టలు ఉతికితేనే తమ



పొట్టనిండుతుందని తాము చేతులతో తీసివేసినా తిరిగి వస్తున్నాయని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్రపు డెక్కల కింద చేపపిల్లలు ఊపిరాడక మృతిచెందుతున్నాయని మత్స్యకారులు తెలిపారు. ఇదిలా ఉండగా వేసవిలో సాయంత్రం సమయంలో పిల్లలతో కలిసి సరదాగా బోటులో విహరిద్దామని ఎంతో ఆశగా ఇక్కడికి వస్తే బోటు వెళ్లకుండా చెరువు మొత్తం గుర్రపు డెక్కతో నిండిపోయి ఉన్నది. దీంతో వారు చేసేదేమీ లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు. అధికారులు స్పందించి చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని మత్స్యకారులు, రజకులు, స్థానికులు కోరుతున్నారు.

# అనుసంధాన మార్గం పూర్తయ్యేనా!

రామగుండం:నిత్యం రద్దీగా ఉండే గ్రామాలతో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం ఆది నుంచీ నిర్లక్ష్యానికి గురవుతోంది. ఎల్కలపల్లిగేటు కాలనీ నుంచి గుంటూరుపల్లి, రొంపికుంట తదితర గ్రామాల మీదుగా మంథని – పెద్దపల్లి ప్రధాన రహదారిని కలిపే ఈ రోడ్డు నిర్మాణం కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు రూ. 2.5 కోట్లు మంజూరయ్యాయి. అంచనాలు రూపొందించి టెండర్లు నిర్వహించడంలో జాప్యం నెలకొంటోంది. సుమారు ఆరు నెలల క్రితం టెండరు పూర్తికాకుండానే హడావుడిగా అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పనులు మొదలుకాలేదు. శాసనసభ ఎన్నికలు పూర్తయ్యాక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మొదటి సారిగా గ్రామీణ ప్రాంత సమస్యలపై నిర్వహించిన సమీక్షలో ఈ రోడ్డు సమస్యే ప్రధానంగా చర్చకు రావడంతో ఆయన శ్రద్ధ కనబరిచారు. టెండరు ప్రక్రియ పూర్తి చేసి జనవరి 30న శంకుస్థాపన చేయడంతో రోడ్డు నిర్మాణం పనులు మొదలయ్యాయి. డి.ఎం.ఎఫ్.టి. నిధులు రూ. 2.5 కోట్లతో ఫెర్టిలైజర్ సిటీ నుంచి రొంపికుంట వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం పనులు చేపట్టగా కొంతభాగం సిమెంటు రోడ్డు నిర్మించారు. కేవలం ఎల్కలపల్లిగేటు కాలనీలో మాత్రం సిమెంటు రోడ్డు నిర్మించిన గుత్తేదారు ఆ తర్వాత తారు రోడ్డు నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లుగా ఎల్కలపల్లిగేటు కాలనీ నుంచి రొంపికుంట వరకు రోడ్డును చదును చేయించారు. కొన్నిచోట్ల ఉన్న రోడ్డును తవ్వించారు. నిర్మాణం చేపట్టకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గతుకుల రోడ్డుతో ప్రజలు, రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పలు మార్లు నామమాత్రంగా రోడ్డు నిర్మాణం,



గుంతల పూడ్చివేత పనులు చేపట్టినా కొద్ది రోజుల్లోనే నామరూపాల్లేకుండా పోయింది. దీనికి తోడుగా రామగుండం ఎరువుల కర్మాగారానికి నీటి సరఫరా కోసం రోడ్డును తవ్వి పైపులైన్లు వేశారు. పైపులైన్లు వేసే సమయంలో ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకోగా పైపులైను నిర్మాణం పూర్తి కాగానే రోడ్డు వేస్తామని ఎరువుల కర్మాగారం యాజమాన్యం హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. పైపులైను నిర్మాణం పూర్తికాగానే ఎరువుల కర్మాగారం యాజమాన్యం చేతులెత్తేసింది. ఎల్కలపల్లి, గుంటూరుపల్లి, రాణాపూరం, రొంపికుంట, సబ్బితం, పేరపల్లి, లింగాల తదితర అనేక గ్రామాలకు చెందిన రైతులు నిత్యం తమ వ్యవసాయ ఉ త్పత్తులను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై కూరగాయలు, పాలు విక్రయించుకునే గ్రామీణులు గతుకుల రోడ్డుతో నానా తంటాలు పడుతున్నారు. వర్షాకాలంలో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు.

# ప్రాణహిత-చేవెళ్ల ఎప్పుడు పూర్తి చేస్తరో చెప్పాలి



చింతలమానేపల్లి, : ప్రజల సమస్యలను గాలికొదిలి రేవంత్ రెడ్డి సర్కారు రాజకీయాల మీద దృష్టి పెట్టిందని, ఇచ్చిన హామీలు మరచిన ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో విరక్తి వచ్చిందని బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రైతాంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా సేకరించిన భూములకు ఇంకా రైతులకు నష్టపరిహారం అందలేదని, తక్షణమే పరిహారం చెల్లించాలని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తుమ్మిడిహెట్టి, సాండ్‌గాం, రణవెల్లి, కోర్సిని గూడెం, హుడికిలి, లోనవెల్లి, సూర్జాపూర్, జంబుగ ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించాలన్నారు. అడ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం రూ. 20 కోట్లు మంజూరు చేసి 10 వేల ఎకరాలకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్‌లో అధికార కాంగ్రెస్ నాయకులు చట్టవిరుద్ధంగా నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పులుల అభయారణ్యానికి కేవలం 60 మీటర్ల దూరంలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, నేషనల్ బోర్డు ఫర్ వైల్డ్ లైఫ్ నుంచి అనుమతులు లేకుండానే చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని కర్జవెల్లి–గూడెం మార్గానికి బీటీ రోడ్డు వర్షాలకు దెబ్బతిని నరక కూపంగా మారిందని మండిపడ్డారు. అధికార పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్సీ దండే విఠల్ చొరవతీసుకుని కేజీబీవీ పాఠశాలకు రోడ్డు వేయించాలని డిమాండ్ చేశారు. మళ్లీ కేసీఆర్ సర్కారు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోమాసె లహంచు, నీలాగౌడ్, రామ్ ప్రసాద్, ఆవుల రాజ్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# ఆర్కే 7గని నార్త్‌లో ఉత్పత్తి నిలిపివేత

శ్రీరాంపూర్,: శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 7గనిలో నార్త్ ఉత్పత్తి పనిస్థలాల్లో ఉత్పత్తి నిలిపి వేయాలని కేంద్ర ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. 2019 నుంచి గని విస్తరణకు అనుమతి కోసం కేంద్ర ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ డైరెక్టర్ ఆఫ్ జనరల్‌కు సింగరేణి యాజమాన్యం 4 సార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ రిజెక్ట్ చేస్తున్నారని తెలిసింది. అనుమతి వచ్చే వరకు ఉత్పత్తి నిలిపివేయాలని అధికారులు శనివారం ఆదేశించారని సమాచారం. నార్త్ పనిస్థలాల్లో ఉత్పత్తి నిలిచిపోవడంతో సుమారు 300 మంది ఉద్యోగులను ఇతర గనులకు తాత్కాలికంగా డిప్యూటేషన్‌పై బదిలీ చేయను న్నారు. నెల రోజుల్లో తిరిగి బొగ్గు ఉత్పత్తికి అనుమతులు వచ్చే అవకాశం ఉందని, అప్పుడు తిరిగి కార్మికులను ఆర్కే 7గనికి తీసుకుంటామని జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. . శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 7 గనిలోని నార్త్ భాగంలో ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం అనుమతులివ్వడంలో జాప్యంతో నేడు



గని మూసి వేయాల్సి వచ్చిందని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి ఆరోపించారు. డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తుండడంపై కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలో అధికార పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీలు అనుమతులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

# నిధులున్నా.. నీరుగారిన నిర్వహణ


జయశంకర్ భూపాలపల్లి: జిల్లాకు సాగునీరందే ఏకైక సాగునీటి కాలువ ఎస్సారెస్పీ డీబీఎం 38.. రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, గణపురం మండలాల మీదుగా ఉప కాల్వలు ఉన్నాయి. వీటి ద్వారా చెరువులు నింపి సాగునీరు అందిస్తారు. కానీ, ఆయా మండలాల పరిధిలోని ఎస్సారెస్పీ కాల్వలు అస్తవ్యస్తంగా మారాయి. గతేడాది కురిసిన వర్షాలకు కాల్వలు దెబ్బతినగా, ఇప్పటికీ మరమ్మతుకు నోచుకోలేదు. నిధులు వచ్చినా కొన్నిచోట్ల పనులు ప్రారంభం కాలేదు. డీబీఎం 38 కాలువ జిల్లాలో 30 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పలుచోట్ల కాలువ లైనింగ్ ధ్వంసమైంది. వరదలకు గండ్లు పడ్డాయి. అని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. రేగొండ, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లో కాల్వల మరమ్మతుకు నీటిపారుదల శాఖకు రూ. 69.86 లక్షలు నిధులు వచ్చాయి. గణపురం మండలానికి రూ. 47.90 లక్షలు, చిట్యాల రూ. 12.15 లక్షలు, రేగొండ రూ. 7.83 లక్షలు, టేకుమట్ల రూ. 1.98 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో టేకుమట్ల మండలంలో పనులు పూర్తయ్యాయి. రేగొండలో ఒ పిచ్చి మొక్కలు, తుప్పలు మొలచి కాల్వ పరిస్థితి అధ్వానంగా మారింది. కాల్వలు ఇలా ఉంటే.. వచ్చే వానాకాలం సీజన్‌లో పంటలకు నీరందుతుందా..? అని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. రేగొండ, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లో కాల్వల మరమ్మతుకు నీటిపారుదల శాఖకు రూ. 69.86 లక్షలు నిధులు వచ్చాయి. గణపురం మండలానికి రూ. 47.90 లక్షలు, చిట్యాల రూ. 12.15 లక్షలు, రేగొండ రూ. 7.83 లక్షలు, టేకుమట్ల రూ. 1.98 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో టేకుమట్ల మండలంలో పనులు పూర్తయ్యాయి. రేగొండలో




ఒకచోట పూర్తికాగా మరో నాలుగు పనులు చేపట్టాల్సి ఉంది. మిగతా ప్రాంతాల్లో ఇప్పటికీ పనులు పూర్తికాలేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వర్షాల కారణంగా పనులు ఆలస్యమయ్యాయని అధికారులు చెబుతున్నారు. రేగొండ మండల కేంద్రంలో ఎస్సారెస్పీ 38 డీబీఎం కాల్వ పిచ్చిమొక్కలతో ఇలా దర్శనమిస్తోంది. కొన్ని చోట్ల ఉపాధి హామీ పథకంలో కూలీలతో తొలగించినా.. కాల్వల మరమ్మతుకు నిధులు మంజూరయ్యాయి. టేకుమట్ల మండలంలో పనులు పూర్తయ్యాయి. రేగొండ, చిట్యాల, గణపురం మండలాల్లో పనులు చేపడతాం. ఉపాధి హామీ పథకంలో కొన్నిచోట్ల కాల్వల్లో పిచ్చి మొక్కలు తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పనుల ప్రారంభానికి ఆటంకం కలిగింది. వర్షాకాలం సీజన్ కల్లా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

# రహదారిపై పశువులు.. ప్రయాణికుల ఇబ్బందులు

భీమారం, : భీమారం మండల కేంద్రంలోని మంచిర్యాల–చెన్నూర్ జాతీయ రహదారిపై రాత్రి వేళలో పశువులు రోడ్లపై సంచరిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నది. ఈ ప్రమాదాల్లో ప్రయాణికులతో పాటు, పశువులూ గాయాలపాలవుతున్నాయి. యాజామానులు ఇండ్లలో పశువులను కట్టేసుకోవాలని పంచాయతీ సిబ్బంది ఇప్పటికే గ్రామంలో ప్రచారం చేశారు. అయినా పట్టించుకోడం లేదని, వాహన దారులు ప్రజలు వాపోతున్నారు. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.



# సాంకేతికతకు అగ్రస్థానం.. ఐఐటీ బాంబే




అడవిదేవులపల్లి:ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఒకటి. దీనిని 1958లో ముంబయిలోని పొవాయిలో 545 ఎకరాల విస్తీర్ణంలో స్థాపించారు. 100 మంది విద్యార్థులతో మొదలైన విద్యాలయం ఇప్పుడు 10 వేల మందికి చేరుకుంది. ఇక్కడ 15 కోర్సుల్లో 1,204 మందికి ప్రవేశం కల్పిస్తున్నారు. 2023లో అత్యధిక వార్షిక వేతనం రూ.3.67 కోట్లు అందుకున్న వారు ఈ క్యాంపస్ నుంచే ఉన్నారు. గతేడాది 50 జేఈఈ అడ్వాన్స్డ్ టాపర్లలో 46 మంది దీన్నే ఎంచుకున్నారు. విశాలమైన క్యాంపస్, ప్రైమ్ లొకేషన్, గొప్ప ప్లేస్‌మెంట్స్, ప్రీమియర్ రీసెర్చ్ సదుపాయాలు, ప్రపంచస్థాయి సిబ్బంది కలిగి టాపర్లను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ఐఐటీ బాంబేలో పీజీ(ఎం.టెక్) చేస్తున్న మిర్యాలగూడకు చెందిన వడత్య వేదశ్రీపలు విషయాలు పంచుకున్నారిలా.. ‘ నాన్న వెంకట్రాం నాయక్ పెద్దవూర మండలం పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, అమ్మ లావూరి పద్మ మిర్యాలగూడ మండలం జాలుబాయితండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. 2019లో బాంబే ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో చేరి.. 2023లో ఇంజినీరింగ్ పూర్తిచేసుకుని 2023 ఆగస్టు నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ‘ఎలక్ట్రానిక్ పవర్ సిస్టమ్’పై పీజీ(ఎంటెక్) చేస్తున్నా. విద్యార్థుల్లో ఆలోచన, ఆత్మస్థైర్యం పెంచేలా బోధన సాగుతోంది. పుస్తకాల్లో లేని ప్రశ్నలు పరీక్షల్లో వస్తుండడంతో తాము నిరంతరం గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఆన్‌లైన్‌లో సమాచారం సేకరించి నోట్స్‌ని ఏర్పాటు చేసుకుంటాం. పలు అంశాలపై చేసిన పరిశోధన పత్రాలను పరిశీలనకు పంపినప్పుడు, ప్రొఫెసర్లు పరిశీలించి, ఉత్తమమైనవాటిని ఇతరుల కోసం ఆన్‌లైన్‌లో పెడతారు. హాస్టళ్లు, మెస్‌ల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యం ఉంటుంది.

నెలవారీగా సమావేశాలు నిర్వహించి ప్రొఫెసర్ల పనితీరు, విద్యార్థుల సమస్యలపై చర్చిస్తారు.కళాశాల చుట్టూ చెట్లూ, సరస్సు,కొండలు ఉండడంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఆంధ్ర–తెలంగాణలో నిర్వహించే వినాయక చవితి, దసరా, శ్రీరామనవమితో పాటు ఉత్తరాదిన నిర్వహించే దుర్గామాత ఉత్సవాలను క్యాంపస్‌లో ఘనంగా నిర్వహిస్తారు. సాంకేతిక తతో పాటు, సాంస్కృతిక కళావారధిగా నిలుస్తుం డడంతో ఇది అగ్రస్థానంలో కొనసాగుతోందని’ చెప్పుకొచ్చింది. ఐఐటీ బాంబే అనేక సంఘాలను కలిగి ఉంది. సొసైటీలు, క్లబ్‌లు, ఇన్‌సింక్–డ్యాన్స్‌క్లబ్, ఫైన్‌ఆర్ట్స్ క్లబ్, ఫోర్త్‌వాల్ క్లబ్, లైఫ్‌స్టైల్ క్లబ్, మూడ్ ఇండిగో సాంస్కృతిక ఉత్సవాలు ప్రధా నమైనవి. నాటకాలు, సాహిత్యం, కళలు, లలితకళలు, సంగీతం, పండగల నిర్వహణ వంటి పలు అంశాలు ఐఐటీ బాంబేని అగ్రస్థానంలో నిలిపాయి.



# సొంత నిర్ణయాలు తగవని అధికారులకు కలెక్టర్ హితవు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 11

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆర్మూర్ శివారులోని చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించగల్గుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు.

ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడిరచాల్సి ఉంటుందని అన్నారు.

వెంటదివెంట డ్కెలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు “నోటా” సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. శిక్షణ తరగతుల్లో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, డీఎల్పీఓ ఏ.శివకృష్ణ, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి: కలెక్టర్



నల్గొండ:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన పాత ఇళ్లు, మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణహాని జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి ఇళ్ల నుంచి ప్రజలను తక్షణమే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలపై ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న చోట రవాణా పునరుద్ధరణ చేయాలని, విద్యుత్తు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడిన చోట తగు చర్యలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని బయటకు పంపాలని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుం చి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యద ర్శులు, పురపాలిక కమిషనర్లు తమ ప్రాంతాల్లో తిరిగి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసు కోవాలన్నారు. రహదారులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ కాజ్‌వేలు, కల్వర్టుల దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సాగర్, మూసీ ప్రాజెక్టు గేట్లు తీసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు, పశువులు, దిగవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లకూడదని వివరించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సహాయక, పునరావాస చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందన్నారు. అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర పాల్గొన్నారు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు నుంచి రామంజపూరం, శాలి గౌరం వెళ్లే ప్రధాన మార్గం లోలెవల్ కల్వర్ట్ కావడంతో భారీ వర్షాల కారణంగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆ మార్గాన్ని ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. శిథిల నివాసాలు, వర్షాలు, వరద బాధితులకు ప్రభుత్వ భవనాల్లో వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి చెప్పారు. నకిరేకల్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. స్వల్ప మరమ్మతులు అవసరం ఉందని, తాను సోమవారం సమీక్ష నిర్వహించి ఇక్కడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. తమకు సౌకర్యాలు లేవని బాలికల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ పాఠశాలకు సొంత భవనం మంజూరైందని అన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ చెప్పారు.కూడా భారీ వర్షసూచన ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి నకిరేకల్‌లో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# కమ్మర్ పల్లి న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నరేంద్ర స్వామి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి: 11 నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల న్యూ ప్రెస్ క్లబ్ ప్రింట్, మీడియా నూతన అధ్యక్షుడుగా నరేంద్ర స్వామిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గతంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వారు వ్యక్తి గత కారణాలతో రాజీనామా చేయడంతో అప్పటివరకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన నరేంద్ర స్వామికి అధ్యక్ష బాధ్యతలు అప్పాజెప్పారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పజెప్పినందుకు అందరితో సమన్వయంతో ఉంటనని కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొలిప్యాక బ్రోరయ్య ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్, కోశాధికారి చిలువేరి వేణుగోపాల్, సలహాదారులు, రమేష్,నాగరాజు అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద రెండు పడక గదుల లబ్ధిదారుల నిరసన..



భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌ను రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారులు ముట్టడించారు. భారాస, భాజపా, సీపీఎం, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు కలెక్టరేట్ గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్– హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. రెండు పడక గదిలో మంజూరు చేసిన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరసించా రు. గత 8 నెలలుగా రెండు పడక గదుల విషయాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే లబ్ధిదారులకు గృహప్రవేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలు, వరదలు ఉన్నందున బ్రిడ్జిలు, కాజువేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. బీబీనగర్ మండలం రుద్రవెల్లి బ్రిడ్జిని ఆయన సందర్శించి మూసీ నది ప్రవాహాన్ని పరిశీలించారు. వరదలు ఎక్కువగా ఉన్నందున బ్రిడ్జిపై ఎవరిని అనుమతించవద్దని, చేపల వేటకు మత్స్యకారులను వెళ్లనివ్వవద్దని, బారికేడింగ్ బందోబస్తుతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.

వాగులు, వరద నీరు పొంగి పొర్లుతున్నందున వాటి దగ్గరకు వెళ్లవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ముఖ్యంగా సెల్ఫీలు, ఫోటోగ్రాపులు తీసుకోవద్దని కోరారు.అనంతరం పోచంపల్లి మండలం రామానందతీర్థ ఇనిస్టిట్యూషన్ సందర్శించి వృతి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు.వెంట బీబీనగర్ తహశీలుదారు శ్రీధర్, పోచంపల్లి తహశీలుదారు బేగంపేట శ్రీకాంత్ రెడ్డి, ఎం.డి.ఓ. భాస్కరరావు, మండల పంచాయితీ అధికారి, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక




నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి11(ప్రజాకలం)

నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతికి చెందిన అరవింద్ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటి సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఈ నెల 18న జరిగే క్రీడాపోటీలో పాల్గొంటారని తెలిపారు.పాఠశాలకు చెందిన ప్రశాంత్, భవాని, మనోహర్ అండర్–14 విభాగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారని వారు తెలిపారు.పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థితో పాటు జిల్లా స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులకు మరియు పిఈటీ సంతోష్ కు పాఠశాల ప్రనోపాధ్యాయురాలు జబీనా అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయికి ఎంపికైన అరవింద్ కు రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా విక్రయ సముదాయాలు



సిరిసిల్ల:ఆధునిక హంగులతో రైతుబజారును నిర్మించారు. అన్ని వసతులు కల్పించారు. అనువుగా ఉన్న సముదాయాలను వదిలి రహదారులపై విక్రయాలు సాగిస్తున్నారు. ఫలితంగా నిత్యం క్రయ, విక్రయదారులతో రద్దీగా ఉండాల్సిన రైతుబజార్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేటట్లు చూడాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో కోట్లాది రూపాయాలతో నిర్మించిన షెడ్లు పాడుబడుతున్నాయి. జిల్లా కేంద్రంలో పాత బస్టాండు సమీపంలోని వైద్యుల కాలనీ, కొత్త బస్టాండు ఎదురుగా, గాంధీచౌక్ సమీపంలో కూరగాయలు, పండ్ల విక్రయాలు సాగుతుంటాయి. సిరిసిల్ల పట్టణంలో సుమారు 300 మంది పైగా ఇదే వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా పాత కూరగాయల మార్కెట్‌లో వినియోగదారుల రద్దీ ఉంటుంది. పాత భవనంలో చోటు లేకపోవడంతో వీధుల్లోని రోడ్లపైనే అమ్మకాలు సాగుతున్నాయి. చేపలను రహదారి పక్కనే విక్రయిస్తున్నారు. అపరిశుభ్రమైన ప్రాంతంలో కడిగి ముక్కలుగా చేస్తున్నారు. దుమ్ముధూళి పడిన మాంసాన్ని తిని వినియోగదారులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు లేకపోలేదు. అలాగే బయట అమ్మకాలు జరిపే విక్రయదారులు ఎండ, వానలతో నానా అవస్థలు పడుతున్నారు. రహదారిపై విక్రయాలు జరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రం అవుతుంది. ఆ దారి గుండా వెళ్లే ద్విచక్రవాహన చోదకులు చుక్కలు చూస్తున్నారు. అక్కడికి వచ్చే వారు రహదారి దాటుతుండటం, ఆటోలు నిలపడంతో సిద్దిపేట– సిరిసిల్ల ప్రధాన రహదారిపై కొంత ఇబ్బంది అవుతుంది.

సిరిసిల్ల రైతులు, కూరగాయల విక్రేతలకు సౌకర్యాల కల్పన దిశగా గత ప్రభుత్వం రైతు బజార్ నిర్మించింది. రూ. 5.17 కోట్లతో రెండేళ్ల క్రితమే సముదాయాలు రూపుదిద్దుకున్నాయి. ఆధునిక హంగులు,

సకల వసతులతో అందుబాటులోకి తెచ్చారు. సుమారు వంద మంది అమ్ముకునే సౌలభ్యం ఉంది. అక్కడికి వచ్చే వినియోగదారులు వాహన పార్కింగ్‌కు సైతం స్థలం అనువుగా ఉంది. అయినప్పటికీ అందులో విక్రయాలు చేసేందుకు రైతులు, వ్యాపారులు ముందుకు రావడం లేదు. అక్కడ కూరగాయలకు గుత్త వేలాలు మాత్రమే సాగుతున్నాయి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన – జిల్లా వైద్యాధికారి



సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 11.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.పాల్వన్ కుమార్ మంగళవారం జిల్లాలోని అహ్మదీపూర్, రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును రికార్డుల ద్వారా తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలలోని ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్ష నమూనాలను రికార్డులను పరిశీలించారు. అనంతరం ఫార్మసీ గదిలో ఉన్న మందులను ఈ ఔషధ రికార్డులను పరిశీలించారు.

ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను రోగుల వద్దకు వెళ్లి తెలుసుకున్నారు ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, IP /OP సంఖ్య పెంచాలని, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, Td -Hub కు రక్త నమూనాలను పంపించాలని, ఎక్సపెక్టెడ్ డేట్ ఆఫ్ డెలవరీ కాలెండరు తయారు చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివెరీస్ అయ్యేవిదంగా ప్లానింగ్ చేసుకోవాలని ప్రజలకు ఎప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ గజ్వెల్ డాక్టర్ శ్రీనివాస్, ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ ప్రణయ్ రాజ్, డాక్టర్ మహరాజ్ బల్లా, రవీందర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో ఉపాధ్యాయురాలు మృతి

అడ్డగూడూర్ ఫిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల పరిధిలో గల చౌళ్ళరామారం - బొడ్డు గూడెం గ్రామ మధ్యలో గల నూతనంగా ఏర్పాటు చేస్తున్న టోల్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించడం జరిగింది, మహిళా తలపై నుండి వాహనం వెళ్లడంతో తల మొత్తం నుజ్జు నుజ్జు అయిన వైనం,మృతురాలు మోత్కూర్ మండలం దాచారం గ్రామంలోని పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది, మంగళవారం నాడు అడ్డగూడూర్ ఎంఈఓ ఆఫీసు నందు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం కి ఉదయం తన సొంత ద్విచక్ర వాహనం పై వెళ్తున్న క్రమంలో బొడ్డుగూడెం, చౌల్లరామారం, గ్రామాల మధ్యన ఏర్పాటు చేస్తున్నటువంటి నూతన టోల్గేట్ వద్ద ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతి చెందిన ఉపాధ్యాయురాలు పేరు ఎండి కుదసియా జబీనా బేగంవయసు 54, మృతురాలికి భర్త,ముగ్గురు కుమార్తెలు, ప్రస్తుతం దాచారం గ్రామంలోనే నివాసం ఉంటున్నారని మృతురాలి భర్త ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్డగూడూరు ఎస్.ఐ డి.నాగరాజు తెలిపారు.





# గ్రామపంచాయతీల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా ఏర్పాటు

## అభ్యంతరాలు స్వీకరిస్తాము - ఎంపీడీవో పి.శంకరయ్య

అడ్డగూడూర్ ఫిబ్రవరి 11 (ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన విధంగా ఎంపీటీసీ జెడ్పీటీసి సాధారణ ఎన్నికలు, కొరకు అడ్డగూడూరు మండల లోని 07 ఎంపీటీసీలు, 17 గ్రామపంచాయతీల,



యొక్క ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాలను గ్రామపంచాయతీ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయము నోటీస్ బోర్డు లపై ప్రచురించడమైనదని ఎంపీడీవో పి.శంకరయ్య తెలియజేశారు , ఈ ముసాయిదా గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్ల జాబితా విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల రాష్ట్ర ఎన్నికల సంఘం వారి నోటిఫికేషన్ లో తెలిపిన విధంగా తేదీ 11 మంగళవారం నుండి తేదీ13 గురువారం వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో 13 గురువారం రోజున ఇట్టి ఎంపీటీసీ 07 గ్రామపంచాయతీలు 17గ్రామపంచాయతీల ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా విషయమై సమావేశం నిర్వహించబడుతుందని తెలియజేశారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భూదాన్ పోచంపల్లి జనవరి 11,(ప్రజా కలం ప్రతినిధి: )



పురపాలక కేంద్రంలో పద్మనగర్ కాలనీ సమీపంలో ఈనెల 9న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జట్ల రాము చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని ఎస్సై కే భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధించి ఆయన మాట్లాడుతూ.. ఆదివారం స్నేహితుడు దేవేందర్ తో కలిసి రాము ద్విచక్ర వాహనం పై జలాల్పురం నుండి పోచంపల్లి వస్తుండగా మార్గ మధ్యలోనే మరో బైక్ ఢీ కొట్టింది. ఈ క్రమంలో రాము, దేవేందర్ ల ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. వీరిద్దరూ రోడ్డు పై పడి పోవడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. ఇరువురిని చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించగా మంగళవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాము మరణించాడని తెలిపారు. ఇతనికి భార్య, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# విహార యాత్రతో విజ్ఞానం

తుర్కపల్లి, ఫిబ్రవరి 11(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం విజ్ఞాన విహారయాత్రలకు బయలుదేరి వెళ్లారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు నరేంద ర్ రెడ్డి మాట్లాడుతూ విహార యాత్రతో విజ్ఞానం పెరుగు తుందని అందుకోసం ములకల పల్లి నుండి నాగార్జున సాగర్ కు విహారయాత్రకు వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపాధ్యాయులు శ్రీశైలం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు




# సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

## :భక్య సంతోష్ నాయక్

తుర్కపల్లి, ఫిబ్రవరి 11(ప్రజా కలం ప్రతినిధి)

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మంగళవారం నాడు జరిగిన సమావేశం




లో మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఫిబ్రవరి 15 జాతీయ సెలవు దినంగా ప్రకటించి సేవాలాల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద భారీ మహాధర్నాను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ భారతదేశంలో బంజారాల జనాభా 16 కోట్లు దేశంలో అన్ని రాష్ట్రాల్లో బంజారాల ఒకే భాషను మాట్లాడతారు, అది గోర్ బొలి, అట్టి గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికారిక భాష గుర్తించాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, రాష్ట్రాల నుండి గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు,

# మార్చి 2 న నిర్వహించే యుద్ధభేరిని విజయవంతం చేయాలి


ఎల్లారెడ్డి ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి : హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద మార్చి 2వ తేదీన నిర్వహించే యుద్ధభేరి




కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఉపాధ్యక్షుడు గులాం శాకీర్ పిలుపు నిచ్చారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశంలో యూపీఎస్ పై యుద్ధభేరి గోడప్రతులను ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# కుంభమేళాకు వెళ్లి అస్వస్థతకు గురై ఎల్లారెడ్డి వాసి మృతి

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణం నుండి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో పుణ్య స్నానమాచరించేందుకు వెళ్లిన ఓ వ్యక్తి మంగళవారం అస్వస్థత గురై మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మంగలి శంకర్ (43) కుంభమేళాకు వెళ్లి అక్కడ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తక్షణమే అతడిని చికిత్స నిమిత్తం అలహాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స చేసినా అతను స్పందించకపోవడం తో వెంటిలేటర్ పై ఉంచి అంబులెన్స్ లో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. శంకర్ ఎల్లారెడ్డి లో సెలూన్ షాపులు నిర్వహించేవాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.



# జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన లింగంపేట మైనారిటీ గురుకుల విద్యార్థి రాహుల్

ఎల్లారెడ్డి (లింగంపేట) ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని లింగంపేట్ మండల మైనారిటీ గురుకుల విద్యార్థి రాహుల్ జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ పి వెంకట రాములు తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ లెవెల్ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి పొందిన రాహుల్ ను డీఈఓ రాజు అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. రాహుల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి వెంకట్రాములు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల లింగంపేట మైనారిటీ గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# తిమ్మారెడ్డి తాండలో కాంగ్రెస్ నాయకుల పర్యటన

## - పలు సమస్యల గుర్తింపు

## - ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తామని హామీ



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని తిమ్మారెడ్డి తండాలో మంగళవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లు పర్యటించి తాండ వాసులకున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తండాలో ప్రధాన సమస్యలు డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, జిపి బిల్డింగ్, సిసి రోడ్డు వంటి సమస్యలు ఉన్నాయని తాండవాసులు కాంగ్రెస్ నాయకుల దృష్టికి తెచ్చారు. తెలిపారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లు మాట్లాడుతూ మీ తండాలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి తండా మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, తండా నాయకుడు రాములు నాయక్, మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, వెల్లుట్ల సంతోష్ కుమార్, మన్య నాయక్, శంకర్ నాయక్, లాల్య నాయక్, గంగారాం, కిషన్, తుకారం, రవి నాయక్, చందర్, పీర్యా నాయక్, చత్య నాయక్, రవి, చందర్, రవి నాయక్, అంబ్రియా నాయక్, మోహన్ నాయక్ మరియు షేర్య నాయక్ తదితరులు ఉన్నారు..

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి11:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం ఆయన బాల్కొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్, ఫిమేల్, జనరల్ వార్డులు, ల్యాబ్, తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. వైద్యులు, అందుబాటులో ఉండి రోగులకు సేవలందిస్తుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.


మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనం తనిఖీ

అంతకుముందు కలెక్టర్ బాల్కొండలోని బాలికల



మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను కిచెన్, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో కొత్తగా టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి11:

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడిరగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని 6064 ప్రిసైడిరగ్ అధికారులు, 8160 మంది ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్ జరిపారు. మాస్టర్ ట్రైనర్స్ చే వీరికి పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ జమదగ్ని వివాహ మహోత్సవంలో పాల్గొన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 11.

రేణుక ఎల్లమ్మ దయతో రాయపోల్ మండల ప్రజలందరూ పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రామారావు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ఆ ఎల్లమ్మ తల్లి దయతో రామారం ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. గత జనవరి 26 తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాలు రాయపోల్ మండలం రామారం గ్రామంలోనే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు గ్రామ ప్రజలందరికీ అందించడం జరుగుతుందన్నారు. అలాగే కొండపోచమ్మ ప్రాజెక్టు



కాలువల ద్వారా రైతంగం పండించే యాసంగి పంటల కోసం నీటిని విడుదల చేయడం జరిగిందని రైతులందరూ బంగారు పంటలు పండించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోలు మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, దౌల్తాబాద్ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, నాయకులు దుర్గాప్రసాద్, కిష్టారెడ్డి, ఇప్ప మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు శంకర్ గౌడ్, మహేష్ యాదవ్, గోపాల్, నర్సింలు, గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపల్ పరిధిలో నీటి సమస్యలు పరిష్కారం చేయాలి

## ఖైరతాబాద్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి వినతి పత్రం

## అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

రాజేంద్ర నగర ఫిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి)

రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఇప్పటి వరకూ సేకరించి, డివిజన్ 18 జలమండలి అధికారులకు ఇచ్చిన పిర్యాదు కాపీలను సదరు ఖైరతాబాద్ జలమండలి ఆఫీసు సందర్శించి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో కలసి తత్వార మణికొండ పురపాలక సంఘ పరిధిలో నెలకొన్న మంచినీటి సమస్య గురించి వివరించి వారికి పార్టీ తరపున ఒక మెమొరండం సమర్పించడం జరిగింది. మెమరీండంలోని ప్రధాన అంశాలు మణికొండ పురపాలక సంఘం పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిన కారణంగా బోర్లు ఎండి పోవడం పురజనులంతా కేవలం జలమండలి సరఫరా చేసే నీటి మీద ఆధార పడటంతో, 1 రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే తగినన్ని ట్యాంకర్లు ఏర్పాటు చేయడం.

2 నెమలి నగర్ లో స్థలం కేటాయించిన చోట 0.5 ఎం.ఎల్.డి నిర్మించడం మరియు గోల్కొండ హిల్స్ కాలనీ వారు రిజర్వాయర్ నిర్మించుట కొరకు తగినంత స్థలం కేటాయించుట కొరకు ముందుకు వచ్చిన కారణంగా ఆ స్థలంలో కూడా రిజర్వాయర్ నిర్మిస్తే చుట్టు పక్కన ఉన్న కాలనీలు అన్నిటికీ మంచినీటి సదుపాయం కలుగుతుంది.

3. ప్రస్తుతం నీటి కనెక్షన్ల కొరకు అర్జీ పెట్టుకొని సాంకేతిక కారణాల వల్ల జలమండలి వారు కనెక్షన్ ఇవ్వలేని కారణంగా వారికి టెంపరరీ క్యాన్ నంబర్లు ఇవ్వాల్సిందిగా కోరడమైనది.

4. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కొన్ని గేటెడ్ కమ్యూనిటీలకు డిస్ట్రిబ్యూషన్ లైన్ వేయకుండా మెయిన్ లైన్ నుంచి కనెక్షన్ ఇచ్చిన కారణంగా రాబోవు కాలంలో మణికొండ నివాసస్తులు మంచినీటి ఎద్దడి ఎదుర్కొనే అవకాశం ఉంది. దీని కారణంగా డిపార్మెంటుకు ఆదాయ వనరుల్లో కోతపడుతుంది కావున డిస్ట్రిబ్యూషన్ లైన్లు వేయమని మనవి.

4. పంచవటి మరియు ఇతర కాలనీలలో ఒక గంట సమయము నీటి సరఫరా చేయవలసి ఉండగా 40 నుంచి 45 నిమిషాలు మాత్రమే మంచినీరు వస్తున్న కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

కావున పైన తెలిపిన విషయాలపై తక్షణమే స్పందించి జలమండలి వారు తగు చర్యలు తీసుకోగలరని పార్టీ తరపున అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి, ఎర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకొంటి విఠల్, రామసుబ్బ రెడ్డి, భాను చందర్, ఆరీఫ్ మొహమ్మద్, బొడ్డు శ్రీధర్ అధికారులను కోరారు.



# ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## - బిఆర్ఎస్ సోషల్ మీడియాను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ ఫిబ్రవరి 11 ప్రజాకలం:

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న ప్రజా పాలనపై ప్రతి పక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను,అపోహలను ప్రజలు నమ్మొద్దని,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలో పేద ప్రజల సంక్షేమం కొరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందని,ప్రస్తుతం రైతులకు రైతుభరోసా ఎకరాకు 6 వేల చొప్పున పంపిణి చేశామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,భూమి లేని పేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి అర్హులైన వారి జాబితా రూపొందించి లబ్దిదారులకు పంపిణి చేయడానికి సన్నాహాలు చేపడుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,వారి మాటలు నమ్మొద్దన్నారు.భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి బిటి రోడ్లకు,సిసి రోడ్లకు,సంగెం వద్ద మూసి వంతెనకు,వలిగొండ నాగారం ముడి వంతెనపై మరమ్మతులు,సాగు నీటి కాల్వల అభివృద్ధికి సుమారుగా 700 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని,మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకై 30 సంవత్సరాలుగా పోరాటం చేశారని,ఎస్సి సమస్యల పరిష్కారానికి వర్గీకరణ అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికె దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు 55 రోజులు కష్టపడి పారదర్శకంగా కులఘనన చేపడితే మాజీ మంత్రి కేటీఆర్ పనిలేక తప్పుడు ప్రచారం చెస్తున్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ సోషల్ మీడియాను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,ఇలాంటి పరిస్థితిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ భీమా నాయక్,పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య,తుమ్మల యూగందర్ రెడ్డి,బాబురావు, బెలిద నాగేశ్వర్,చిలుగురి సత్తిరెడ్డి,జక్క జంగారెడ్డి, బత్తిని సహదేవ్,కానుల వెంకన్న,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోళ్లకు బర్డ్ ఫ్లూ చికెన్ పై ఆంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి)

కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వైరస్ తో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందరు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో భారీ సంఖ్యలో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్ ఫ్లూయెంజా (హెచ్5ఎన్1 - బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని నిర్ధారించారు.

ఈ వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తూ తెలంగాణకు కూడా విస్తరించనుం దన్న సమాచారం నేపథ్యంలో కొన్ని రోజులు కోళ్ల పెంపకం.. మాంసం వినియోగం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తగా ఈ హెచ్చరికలు జారీ చేస్తున్నట్లుగా తెలంగాణ పశుసంవర్ధక, మత్స్యశాఖ విభాగం తెలిపింది. అలాగే చికెన్ వంటకాలకు కొన్ని రోజులు తెలంగాణ ప్రజలు దూరంగా ఉండాలని కోరింది..

కోళ్ళు, ఇతర జంతువులలో సంభవించే అనుమానస్పద, వైరస్ మరణాల వివరాల పట్ల కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. కోళ్ల పెంపకందారులు, పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై బర్డ్ ఫ్లూ వ్యాప్తి, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొంది. జిల్లాలోని కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నీ దవాఖానలో సమాచారం ఇవ్వాలని యాజమానులకు సూచించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రతిష్ఠాత్మకం

## - క్యాడర్, లీడర్ అప్రమత్తంగా ఉండాలి

## - కరీంనగర్ జిల్లా నేతలతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజా కలం ప్రతినిధి)

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమని, పార్టీ నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి పనిచేయాలని కరీంనగర్ జిల్లా నేతలకు ఆ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి సూచించారు. ఈ ఎన్నికల్లో గెలిచి.. అదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికలకూ సమాయత్తం కావాలన్నారు. స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, సర్పంచ్లుగా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నాయకులను ఈ ఎన్నికల్లో భాగస్వాములను చేయాలని చెప్పారు. తద్వారా రేపటి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం సులభతరమవుతుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ను నిర్వహించారు. మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ప్రతి ఓటూ కీలకమేనని, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాగాన్ని భాగస్వామ్యం చేయగలిగితే గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని అన్నారు.



## మెడికల్ సీట్లలో 'స్థానికత' కేసును విస్తృత ధర్మాసనానికి

# బదిలీ చేయండి

## సుప్రీంకోర్టును కోరిన తెలంగాణ ప్రభుత్వం

## పరిశీలిస్తామన్న ద్విసభ్య ధర్మాసనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానికత అంశానికి సంబంధించిన కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని మంగళవారం తెలంగాణ ప్రభుత్వం కోరింది. పీజీ సీట్లకు స్థానికత వర్తించదని ఓ కేసులో ఇటీవల సుప్రీంకోర్టు స్పష్టం చేయడం, ఏపీ అభ్యర్థులకూ తెలంగాణ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వినతికి ప్రాధాన్యం ఏర్పడింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలు చేసిన తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఆ కేసును విస్తృత ధర్మాసనానికి పంపాలని కోరింది. గతంలో సుమారు వంద మంది ఏపీ విద్యార్థులు హైకోర్టులో పిటిషన్ వేసి... ఆంధ్రప్రదేశ్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన తమకు కూడా ఆర్టికల్ 371(డి) ప్రకారం తెలంగాణలోని పీజీ మెడికల్ సీట్లలో స్థానికతను వర్తింపజేయాలని కోరారు. దీనిని అప్పుడే తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా ఆర్టికల్ 371(డి) ప్రకారం పదేళ్లపాటు మాత్రమే ఏపీ విద్యార్థులకు తెలంగాణలో స్థానికతను వర్తింపజేయాలని స్పష్టంగా ఉందని తెలిపింది. ఈ నిబంధన ప్రకారం.. 9వ తరగతి నుంచి 12వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానిక కోటా వర్తిస్తుంది అంటూ వాదనలు వినిపించింది. ఈ వాదనతో ఏకీభవించని హైకోర్టు... ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర రీజియన్లలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులకు తెలంగాణలో పీజీ మెడిటల్ సీట్ల కేటాయింపులో స్థానికతను వర్తింపజేయాలని తీర్పునిచ్చింది. ఆర్టికల్ 371(డి)..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు వర్తిస్తున్నదని, అందులో సవరణలు చేసే వరకు ఏపీ, రాయలసీమ విద్యార్థులు తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని తెలిపింది. ఈ తీర్పును గతేడాది డిసెంబర్ 18న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై మరికొందరు కూడా పిటిషన్లు వేశారు. ఇవి మంగళవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కే వినోద్ చంద్రన్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ పీజీ మెడికల్ సీట్లలో ప్రవేశాలకు స్థానికతను వర్తింపజేయవద్దని గత నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. పీజీ వైద్యవిద్యలో రాష్ట్ర కోటా కింద 50 శాతం సీట్లను నివాస ఆధారంగా భర్తీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసిన విషయాన్ని వివరించారు. ఈ నేపథ్యంలో తమ అప్పీలుపై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని ధర్మాసనాన్ని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి స్పందిస్తూ విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే తొలుత తాము వాదనలు వినాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆ తర్వాతే తెలంగాణ పిటిషన్పై ఏం చేయాలన్నది నిర్ణయిస్తామని తెలిపారు.


# టెక్నాలజీ అంటే హైదరాబాద్ వైపు చూడాలి

## గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లుగా జీసీసీలు

## ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారే సత్తా తెలంగాణకుంది: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 : టెక్నాలజీ అంటేనే ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హెచ్ఐసీసీలో మంగళవారం జరిగిన 32వ హైసియా నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్గా హైదరాబాద్ను మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి వాటిని గ్లోబల్ వాల్యూ యాడెడ్ సెంటర్లు(జీవీసీ)గా మార్చాలని సంకల్పించినట్లుగా వివరించారు. తెలంగాణ ఐటీ రంగం వార్షిక వృద్ధి రేటు 13% పైచిలుకు, ఐటీ ఎగుమతుల విలువ 32 బిలియన్ డాలర్లు, దేశీయ ఐటీ అవుట్పుట్ 5 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారే సత్తా తెలంగాణకు ఉం దన్నారు. పెట్టుబ డులు హైదరాబాద్కే పరిమితం చేయకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నా మన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. విదేశాలకు ముడి వస్తువులు, విడి భాగాలు సరఫరా చేయడానికే పరిమితం కాకుండా ఇక్కడే అంతిమ వినియోగ వస్తువులు తయారయ్యేలా చూడటమే తమ లక్ష్యమన్నారు.





Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

[redacted] **makrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Pu [redacted] 503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com